ప్రజాశక్తి

శనివారం 29 మార్చి 2025 8 పేజీలు

గుంటూరు

పల్నాడు

నేడు గుంటూరు కౌన్సిల్ బడ్జెట్ సమావేశం

- రూ.1018.23 కోట్ల అంచనాలతో ప్రతిపాదనలు
- 2024-25లో భారీగా తగ్గిన అంచనాలు
- మూణ్ణెల్లుగా నోచుకోని సాధారణ సమావేశం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లాప్రతినిధి

గుంటూరు నగర పాలక సంస్థ బడ్జెట్ సమావేశం శనివారం జరగనుంది. శనివారం టిడిపి ఆవిర్భావ దినోత్సవం ఉన్నందన వాయిదా వేయాలని పలువురు టిడిపి ప్రజా ప్రతినిధులు కోరినా అధికారులు తిరస్కరించారు. మార్చి 31లోగా బడ్జెట్‌ను ఆమోదించకుంటే ఆర్థికంగా, సాంకేతికంగా ఇబ్బందులు వస్తాయని, తప్పని సరిగా బడ్జెట్ సమావేశం నిర్వహించాలని అధికారులు తెలిపారు. ఇన్‌ఛార్జి మేయర్ షేక్ సజీలా అధ్యక్షతన ఈ సమావేశం జరగనుంది. సమావేశంలో 2024-25 సవరణ బడ్జెట్, 2025-26 ఆర్థిక సంవత్సరానికి అంచనాల బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. మొత్తం రూ.1018.23 కోట్ల అంచనాలతో బడ్జెట్ ప్రవేశ పెట్టనున్నారు.

2024-25 అంచనాల బడ్జెట్ మొత్తం రూ.923.47 కోట్లుగా చూపారు. అయితే సవరణ బడ్జెట్‌లో అంచనాలు భారీగా మారిపోయాయి. 2024-25 ఆర్థిక సంవత్సరంలో సవరణ బడ్జెట్‌ను రూ.665.73 కోట్లుగా తాజా అంచనాల్లో చూపారు. కొత్తగా వచ్చిన ఆదాయం ఆశించిన స్థాయిలో పెరగకున్నా ప్రభుత్వం నుంచి వివిధ పద్దుల కింద వస్తున్న సంక్షేమ పథకాల సొమ్ములు, కేంద్ర ప్రాయోజిత పథకాల నిధులు, గుంటూరు నూతనంగా నిర్మించనున్న పలు రైల్వే ఓవర్ బ్రిడ్జిలకు సంబంధించి సొమ్ములతో అధిక మొత్తంలో అంచనాలను రూపొందించారని తెలుస్తోంది. అయితే రానున్న ఆర్థిక సంవత్సరం నుంచి స్థానిక సంస్థల నుంచి ప్రభుత్వానికి ఎటువంటి సొమ్మూ పంపాల్సిన అవసరం లేదని కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. స్థానిక సంస్థల ఆదాయాన్ని స్థానిక అభివృద్ధికి, మునిసిపల్ అవసరాలకు ఖర్చు పెట్టాలని సూచించారు. ఇప్పటి వరకు ప్రజలు చెల్లించే పన్నులకు సంబంధించి ఇచ్చే చెక్కులను ప్రభుత్వానికి పంపేవారు. సిఎఫ్ ఎంఎస్ ద్వారా ప్రభుత్వ ఖజానాకు జమ చేసే వారు. ▶ 2లో

విద్యుత్ భారాలపై సిపిఎం నిరసన

ప్రజాశక్తి- తాడేపల్లి, పల్నాడు జిల్లా

ప్రజల నెత్తిన భారాలు మోపి ట్రూ ఆఫ్ చార్జీలు, స్మార్ట్ మీటర్ల ఏర్పాటు విషయంలో టిడిపి, వైసిపి లతీరు తెర ముందు గుద్దులాట- తెర వెనుక ముద్దులాట లాగా ఉందని సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వై.నేతాజి ఎద్దేవ చేశారు. వ్యవసాయ మోటార్లతో పాటు వాణిజ్య సంస్థలకు స్మార్ట్ మీటర్లు బిగిస్తున్నా మంత్రి లోకేష్ నోరు మెదపడం లేదని, దీనిపై ఆయన వెంటనే స్పందించాలని సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయ్‌కుమార్ డిమాండ్ చేశారు. ప్రజలపై కరెంటు చార్జీల బాదుడు రద్దు చేయాలని కోరుతూ గుంటూరు జిల్లా తాడేపల్లిలోని నులకపేటలోని విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద, పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని విద్యుత్ శాఖ కార్యాలయం వద్ద శుక్రవారం నిరసన చేపట్టారు. నులకపేటలో నిరసనకు సిపిఎం తాడేపల్లి పట్టణ కార్యదర్శి బి.వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించగా నేతాజి మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం పెంచిన చార్జీలను కూటమి ప్రభుత్వం ఎందుకు అమలు చేస్తుందని విమర్శించారు. ప్రతిపక్షంలో ఉన్న సమయంలో బాదుడే బాదుడని పెద్ద ఎత్తున ప్రచారం చేసిన టిడిపి నేడు రూ.లక్ష పదివేల కోట్లను ప్రజలపై భారమేసిందని మండిపడ్డారు. విద్యుత్ ఒప్పందాలు గత జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ▶ 2లో

తాడేపల్లి పట్టణం నులకపేట, నరసరావుపేటలో నిరసన తెలియజేస్తున్న సిపిఎం శ్రేణులు

తుళ్లూరులోని సిఆర్‌డిఎ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న రాజధాని పారిశుధ్య కార్మికులు

కడుపులు కాల్చేదే ప్రజారాజధానా?

జీతాలివ్వకపోవడంపై రాజధాని పారిశుధ్య కార్మికుల ఆవేదన - సిఆర్‌డిఎ కార్యాలయం ఎదుట ధర్నా

ప్రజాశక్తి - తుళ్లూరు

ఫిబ్రవరి నెల జీతం ఇప్పటివరకు ఇవ్వలేదు. మరో నాలుగురోజులు గడిస్తే ఉగాదితో పాటు మార్చి నెల కూడా గడిచి ఏప్రిల్ వస్తుంది.. మేం పండుగ చేసుకోకూడదా..? అని రాజధాని ప్రాంత పారిశుధ్య కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. జీతాలు సరిగా చెల్లించని ఏజెన్సీ, సిఆర్‌డిఎ అధికారుల వైఖరిని నిరసిస్తూ స్థానిక సిఆర్‌డిఎ ప్రాంతీయ కార్యాలయం వద్ద శుక్రవారం గ్రీవెన్స్ డే సందర్భంగా రాజధాని ఏరియా పారిశుధ్య కార్మిక సంఘం ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సంఘం గౌరవాధ్యక్షులు ఎం.రవి మాట్లాడుతూ నెలల తరబడి జీతాలు చెల్లించకుండా కడుపులు కాలుస్తున్నారని, ప్రజా రాజధాని అంటే ఇదేనా? అని నిలదీశారు. రాష్ట్రమంతా పారిశుధ్య కార్మికులకు రూ.21 వేలు ఇస్తుంటే రాజధానిలో మాత్రం రూ.12 వేలతో సరిపెడుతున్నారని అన్నారు. ▶ 2లో

వర్సిటీ పదవుల్లో సామాజిక న్యాయం

- ఆచార్య నాగార్జున యూనివర్సిటీ పాలకమండలి నిర్ణయం
- ల్యాబ్ ఇన్‌స్పెక్టర్ హోదా మార్పు, ఉద్యోగ విరమణ వయస్సుపై చర్చ

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం పాలక మండలి సమావేశం వర్సిటీలో ఇన్‌ఛార్జి విసి కె.గంగాధర్ అధ్యక్షతన శుక్రవారం నిర్వహించగా పలు కీలక నీర్ణయాలు తీసుకున్నారు. ఆర్థిక, విద్యాపరమైన అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. రెగ్యులర్ కానీ ఉద్యోగుల ఉద్యోగ విరమణ వయస్సుపై ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్ణయం తీసుకోవాలని నిర్ణయించగా ఎన్నో ఏళ్లుగా అకడమిక్ కౌన్సిలర్లుగా పనిచేస్తున్న వారిని అసిస్టెంట్ ప్రొఫెసర్ హోదా ఇవ్వాలనే ప్రతిపాదనపై చరించారు. అకాడమిక్ కౌన్సిలర్ నియామకం, విధివిధానాలు, వర్క్‌లోడ్ వంటివాటిపై నివేదించాలని సూచించి నిర్ణయమేమీ తీసుకోకుండానే ఆ అంశాన్ని ప్రక్కన పెట్టారు. లాంగ్వేజ్ ల్యాబ్ ఇన్‌స్పెక్టర్ హోదా నుంచి అసిస్టెంట్ ప్రొఫెసర్ హోదాగా మార్పు చేయాలని చర్చ వచ్చినప్పుడు గతంలో ఈ విధానం ఎలా ఉంది? ప్రస్తుతం జరుగుతుంది? అనే అంశాలను పరిశీలించారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ నియామకానికి ఉన్న ప్రభుత్వ నిబంధనల ▶ 2లో

ఎన్నికకు మళ్లీ నలుగురే హాజరు..!

నరసరావుపేట వైఎస్ ఎంపిపి ఎన్నిక కోరం లేక మరోసారి వాయిదా

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావుపేట మండల వైఎస్ ఎంపిపి పదవి కోసం జరగాల్సిన ఎన్నిక కోరం లేని కారణంగా మళ్లీ వాయిదా పడింది. ఎన్నికల అధికారి ఐ.మురళి ఆధ్వర్యంలో ▶ 2లో



బాలుణ్ణి చంపిన ఒకరికి జీవిత ఖైదు -2లో

రంజాన్ సమయాలు

ఇఫ్తార్ : 6.25 (శనివారం - సాయంత్రం)

సహర్ : 4.48 (ఆదివారం - ఉదయం)

7వ వర్ధంతి శ్రద్ధాంజలి

కామ్రేడ్ భీమిరెడ్డి సాంబిరెడ్డి గారు

సి.పి.యం పార్టీ రాష్ట్ర నాయకులు

మా అందరి ఉన్నతికై శ్రమించి ఆప్యాయత అనురాగాలు పంచి,
మాకు మార్గదర్శకుడిగా ప్రజా ఉద్యమాల్లో ఆదర్శమూర్తిగా మా అందరి
హృదయాలలో నిలిచి అనురాగ స్మృతులు మిగిల్చిన మీకు అరుణాంజలి ఘటిస్తూ...
సమ సమాజ స్థాపనకై మీ ఆశయ స్ఫూర్తితో కొనసాగుతాము...

భార్య : భీమిరెడ్డి వెంకట సుబ్బమ్మ

కూతురు : అనసూయ

మనుమళ్లు, మనవరాలు

రమేష్, అనిల, సుదీప్‌చంద్

ముని మనవరాలు ధృవ శిశిర కాజ, మంగళగిరి మండలం.

నేడు గుంటూరు కౌన్సిల్ బడ్జెట్ సమావేశం

(మొదటి పేజీ తరువాయి)

వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి నేరుగా ఈనిధులను స్థానికంగా ఖర్చు పెట్టుకునే వెసులుబాటు కల్పించడం వల్ల దాదాపు రూ.100 కోట్ల వరకు ఆదాయం పెరుగుతుందని అంచనా వేస్తున్నారు.

ఇదే సమయంలో ప్రభుత్వం నుంచి కూడా ఇక మీదట ఎటువంటి నిధులూ వచ్చే అవకాశం లేదని, మీ నిధులు మీరే ఖర్చు పెట్టుకోవాలని అధికారులు ఇప్పటికే సంకేతాలు ఇచ్చారు. ఈ నేపథ్యంలో తాజా పరిణామాలను దృష్టిలో పెట్టుకుని బడ్జెట్ అంచనాలను రూపొందించారు. అంతేగాకుండా కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే నిధులకు మాత్రం స్థానిక సంస్థల వాటాను పూర్తిగా కార్పొరేషన్ భరించాల్సి వుంటుంది. ఇలా ఉండగా గత జనవరి 4న వాయిదా పడిన కౌన్సిల్ సమావేశంలో ప్రతిపాదించిన ప్రియాంబుల్స్‌కు సంబంధించి బడ్జెట్‌లో ప్రతిపాదనలు చేశారు. అయితే వాయిదాడి పడిన సమావేశంలో పెండింగ్‌లో ఉన్న ఎజెండాను మాత్రం ఈ సమావేశంలో ప్రతిపాదించలేదు. డిసెంబరు 20న నిర్వహించాల్సిన సమావేశం అర్ధాంతరంగా వాయిదా పడినా ఇంత వరకు మళ్లీ పూర్తి స్థాయిలో సమావేశం నిర్వహించకపోవడం వల్ల ప్రజలకు సంబంధించిన పలు సమస్యలపై చర్చించేందుకు అవకాశం లేకుండా పోయిందని పలువురు కార్పొరేటర్లు అంటున్నారు.

విద్యుత్ భారాలపై సిపిఎం నిరసన

(మొదటి పేజీ తరువాయి)

రూ.1800 కోట్ల అవినీతికి పాల్పడ్డాడని ఆరోపణలు వస్తే టిడిపి ప్రభుత్వం ఎందుకు విచారణ చేయడం లేదని ప్రశ్నించారు. గత ప్రభుత్వం స్మార్ట్ మీటర్లు బిగించటానికి ప్రయత్నిస్తే పగలగొట్టండని పిలుపునిచ్చిన మంత్రి లోకేష్ అవే స్మార్ట్ మీటర్లను ప్రజల నెత్తిన ఎందుకు రుద్దుతున్నారని ప్రశ్నించారు. తెనాలి- మంగళగిరి పట్టణాలను స్మార్ట్ సిటీల పేరుతో స్మార్ట్ బాదుడు మొదలుపెట్టబోతున్నారని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు కె.కరుణాకర్‌రావు, వి.దుర్గారావు, డి.విజయ్‌బాబు, లీలమ్మ, గోపమ్మ, కె.బాబురావు, వెంకన్న, ఫిరోజ్‌ఖాన్, ఎన్.దుర్గారావు, బి.రామారావు, తులసమ్మ, వెంకటరత్నం పాల్గొన్నారు.

నరసరావుపేట నిరసనలో విజయ్‌కుమార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు గత ప్రభుత్వం ప్రజలపై వేస్తున్న విద్యుత్ అదనపు బారాలను తగ్గిస్తామని, స్మార్ట్ మీటర్ల బిగింపును ఉపసంహరించుకుంటామని చెప్పారని గుర్తు చేశారు. అదనపు భారాలు తగ్గించకపోగా స్మార్ట్ మీటర్ల బిగింపు చర్యను వేగవంతం చేసిందని మండిపడ్డారు. మరోపక్క పేదల ఆదాయాలు, కార్మికుల వేతనాలు పెరగకపోవడంతో ఈ అదనపు విద్యుత్ ఛార్జీలు చెల్లింపుకు ప్రజానికం అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల ప్రచారంలో చేసిన వాగ్దానం మేరకు విద్యుత్ అదనపు చార్జీలను తగ్గించాలని, స్మార్ట్ మీటర్ల బిగింపు ప్రక్రియ ఉప సంహరించుకోకుంటే మరో విద్యుత్ పోరాటానికి సిద్ధం అవుతామని హెచ్చరించారు. అనంతరం ఎస్ఇ కార్యాలయంలో జెఎఒ చంద్రశేఖర్‌కు వినతిపత్రం అందజేశారు. సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.ఆంజనేయులునాయక్, నాయకులు టి.పెద్దిరాజు, నరసరావుపేట మండల కార్యదర్శి డి.శివకుమారి, నాయకులు కె.నాగేశ్వరరావు, ఎం.ఆంజనేయులు, ఎన్.వి రాజు, షేక్ చిన్న అల్లాబక్షు, మస్తాన్‌వలి, సుభాష్ చంద్రబోస్ పాల్గొన్నారు.

నరసరావుపేట మార్కెట్ యార్డ్ చైర్మన్‌గా పూనాటి శ్రీనివాసరావు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా : నరసరావుపేట మండల వ్యవసాయ మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్‌గా నరసరావుపేట మండలం పమిడిపాడు గ్రామానికి చెందిన పూనాటి శ్రీనివాసరావు నియమితులయ్యారు. ఈ మేరకు శుక్రవారం ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ టిడిపిలో కష్టపడిన వారికి న్యాయం జరుగుతుందన్నారు. తన నియామకానికి సహకరించిన ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. శ్రీనివాసరావుకు పలువురు అభినందనలు తెలిపారు.

గుంటూరు 'బార్' అధ్యక్షునిగా యంగలశెట్టి శివసూర్యనారాయణ

ప్రజాశక్తి- గుంటూరు లీగల్

గుంటూరు బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా యంగలశెట్టి శివ సూర్యనారాయణ (బబ్లూ) ఎన్నికయ్యారు. ఆయన తన సమీప ప్రత్యర్థి మధిర నాగేశ్వరరావు పై 201 ఓట్ల మెజారిటీతో ఎవిజయం సాధించారు. 2025-26 సంవత్సరానికి గాను నూతన కార్యవర్గాన్ని ఎన్నుకునేందుకు గురువారం పోలింగ్ నిర్వహించారు. అనంతరం ఉత్కంఠ భరితంగా ప్రారంభమైన కౌంటింగ్ ప్రక్రియ అర్ధరాత్రి రెండున్నర గంటలకు ముగిసింది. తొలుత మిగిలిన కార్యవర్గం కౌంటింగ్ ఒక్కొక్కటీ పూర్తి చేసి చివరిగా రాత్రి 11 గంటలకు అధ్యక్ష పదవికి పోలైన ఓట్ల లెక్కింపు నిర్వహించారు.

ఈ పదవికి ఈ ఏడాది చతుర్ముఖ పోరు జరిగింది. మొత్తం 1639 మంది న్యాయవాదులు ఓటు హక్కు వినియోగించుకున్నారు. అధ్యక్షునిగా పోటీ చేసిన శివ సూర్య నారాయణకు 819 ఓట్లు పోలవగా మధిర నాగేశ్వరరావుకు 618 ఓట్లు పోలయ్యాయి. కాజా భరద్వాజ కు 124 ఓట్లు రాగా నంబూరు పాములుకు 59 ఓట్లు వచ్చాయి. 21 మంది నోటా కు ఓటు వేశారు. ఉపాధ్యక్ష పదవికి చింతా రామకోటిరెడ్డి (934) తన ప్రత్యర్థి మాలే దేవరాజు(621)పై 313 ఓట్ల తేడాతో విజయం సాధించారు. ప్రధాన కార్యదర్శి పదవికి జరిగిన త్రిముఖ పోరులో మోదుకూరి శ్రీనివాసరావు (640) తన సమీప ప్రత్యర్థి యరసాని అజయ్ కుమార్(476)పై 164 ఓట్ల మెజారిటీతో గెలిచారు. మూడో అభ్యర్థి మొఘల్ కాలేషా బేగ్ కు 449 ఓట్లు పోలయ్యాయి. జాయింట్ సెక్రటరీ పదవికి ఐ.విజయ్ వర్మ (853) తన ప్రత్యర్థి కొమ్మినేని చంద్రశేఖర్ (656) పై 197 ఓట్ల మెజారిటీ తో గెలిచారు.

ట్రెజరర్ పదవికి గూడూరి అశోక్ కుమార్(803) తన ప్రత్యర్థి జి వి ఎస్ ఆర్ కె ఎస్ చంద్రన్ (715) పై 88 ఓట్ల మెజారిటీతో గెలిచారు. లైబ్రరీ సెక్రటరీ పదవికి బొప్పా శ్రీనివాసరావు (791) తన ప్రత్యర్థి ఎం.పాపిరెడ్డి (776) పై 15 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీ పదవికి గండికోట శేషగిరిరావు(763) తన ప్రత్యర్థి కుప్పాల హనుమంతరావు (743) పై 20 ఓట్ల మెజారిటీతో గెలిచారు, లేడీ రెప్రజెంటేటివ్ పదవికి పురాణం కళ్యాణి (777) తన ప్రత్యర్థి అడపా ఇందిర(754) పై 23 ఓట్ల మెజారిటీ తో గెలిచారు. నాలుగు సీనియర్ ఎగ్జిక్యూటివ్ పదవులకు గాను మోర్ల బాల సుందరి, దాదా కరీం మొహమ్మద్, బండ్ల కృష్ణ, పల్లె నరసింహారావు, పొట్టిమూర్తి సురేష్ కుమార్ ఐదుగురు పోటీ పడగా పోలింగ్ ప్రారంభమయ్యాక బ్యాలెట్ పేపర్లో తప్పు దొర్లినట్టు గుర్తించి దాన్ని సరిదిద్దే క్రమంలో పోటీలో వున్న అందరు అభ్యర్థుల ఆమోదంతో ఐదుగురు అభ్యర్థులను ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు. మూడు జూనియర్ ఎగ్జిక్యూటివ్ పదవులకు లింగాల మారుతీ శివ నాగ ప్రసాద్ (758), పెరుమాళ్ళ శివరంగ నాయకులు (744), షేక్ రెహానా బేగం (712)లు గెలుపొందారు. నాల్గవ అభ్యర్థి రాయపూడిశ్రీనివాసరావుకు 638 ఓట్లు పోలయ్యాయి. లేడీ ఎగ్జిక్యూటివ్ పోస్టుకు మందా విజయ (937) తన ప్రత్యర్థి కుందేపు కవిత (571) పై 366 ఓట్ల మెజారిటీ తో ఘన విజయం సాధించారు. శుక్రవారం శివ సూర్యనారాయణ తనతోపాటు గెలిచిన ఇతర కార్యవర్గ సభ్యులతో కలిసి బాధ్యతలు స్వీకరించారు. నూతన కార్యవర్గాన్ని పలువురు న్యాయవాదులు రాజకీయ పక్షాల నాయకులు అభినందించారు.

నూతన అధ్యక్షులు శివసూర్యనారాయణ

వర్సిటీ పదవుల్లో సామాజిక న్యాయం

(మొదటి పేజీ తరువాయి)

మేరకు నోటిఫికేషన్ ఇంటర్వ్యూ ఆధారంగా నిబంధనలు పాటించాలని నిర్ణయించినట్లు సమాచారం. దూరవిద్య కేంద్రంలో ఐసిటీ డైరెక్టర్ పోస్టు భర్తీ కోసం నోటిఫికేషన్ జారీ విషయంలో పాలకమండలి సానుకూలంగా స్పందించింది. పాలనపరమైన పదవులకు సామాజిక న్యాయం పాటించలేదని అంశాలు పలువురు సభ్యులు లేవనెత్తగా ఇకపై పాటిస్తామని అధికారులు చెప్పినట్లు సమాచారం. వికాస ఉద్యోగులు చేసిన రుణాల పెంపు విజ్ఞప్తిపై రూ.10 లక్షల నుంచి రూ.20 లక్షలకు పెంపు అంశం ప్రభుత్వ నిబంధనలకు లోబడి కేటగిరీల వారీగా చేయాలనే ప్రతిపాదనను పాలకమండలి సభ్యులు చర్చించారు. పారిశుధ్య ఇబ్బందులపై ప్రైవేట్ సంస్థకు కాంట్రాక్టు ఇచ్చే విధానం జరిగిందని సభ్యులు కొందరు ప్రశ్నించగా ఆ కాంట్రాక్టును నోటిఫికేషన్ ద్వారా టెండర్ విధానం ద్వారా నిర్ణయం తీసుకోవాలని పాలకమండలి సభ్యులు సూచించారు. చనిపోయిన ఉద్యోగుల పిల్లలకు ఉద్యోగ అవకాశం కల్పించే అంశంపై ఇటీవల హైకోర్టు ఇచ్చిన తీర్పును పరిగణలోకి తీసుకొని లీగల్ ఒపీనియన్ ప్రకారం ముందుకెళ్లాలని నిర్ణయించినట్లు సమాచారం. గతంలో డైలీవేజ్ వర్కర్లను ఎన్ఎంఆర్‌లుగా మార్చే అంశాన్ని ప్రతిపాదించగా తర్వాత ప్రభుత్వానికి రాయండి అంటూ సూచించారు. సమావేశంలో రెక్టార్ రత్నషీలామణి, రిజిస్ట్రార్ జి.సింహాచలం, స్థానిక పాలకమండలి సభ్యుల ప్రొఫెసర్ సుమంత్ కుమార్, ప్రొఫెసర్ జగదీష్ నాయక్, డాక్టర్ వెంకటేశ్వరరావు, డాక్టర్ సాహెదార్ పాల్గొన్నారు.

కడుపులు కాల్చేదే ప్రజారాజధానా?

(మొదటి పేజీ తరువాయి)

స్వచ్ఛఆంధ్ర పేరుతో ఒకపక్క కార్మికులను సత్కరిస్తూ రాజధానిలో మాత్రం కాల్చుకు తింటున్నారని విమర్శించారు. రాజధానిలో పనిచేస్తున్న కార్మికులకు గత ప్రభుత్వం నిలిపివేసిన రాజధాని సామాజిక పింఛనును పునరుద్ధరిస్తామని చెప్పిన వారు కాలయాపన చేస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి, మంత్రులు, న్యాయమూర్తులు, విఐపిలు నిత్యం రాకపోకలు సాగించే రాజధానిలో కార్మికుల సంఖ్య పెంచకుండా ఉన్న కార్మికులనే సీడ్ యాక్సెస్ రోడ్డును శుభ్రం చేసే పనికి పురమాయించడం, ఆ ఊరంటూ.. ఈ ఊరంటూ తిప్పుడూ పని భారం మోపడం వల్ల కార్మికులు రోగాల పాలవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమస్యలన్నింటినీ పరిష్కరించడంతోపాటు వేసవి తీవ్రత దృష్ట్యా కార్మికులకు మజ్జిగ, తాగునీరు సరఫరా చేయాలని, రక్షణ పరికరాలు అందజేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకుంటే దశలవారీగా ఆందోళనలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ధర్నా అనంతరం సిఆర్‌డిఎ డిసిడిఒ బి.శ్రీనివాసరావుకు అర్జీనిచ్చారు. సంఘం అధ్యక్షులు చెరుకూరి సుశీల, నాయకులు ఎల్.సుఖవేణి, ఎస్.వీర్లంకమ్మ, బుజ్జి, ఎం.మేరీ, మాలతి, జి.మరియమ్మ, అరుణ్ కుమార్, సామ్రాజ్యం, దేవి, వెంకటేశ్వరరావు, శేషయ్య, వెంకటరమణ, మార్తమ్మ, కె.అరుణ్ కుమార్, మధురవాణి పాల్గొన్నారు.

ఎన్నికకు మళ్లీ నలుగురే హాజరు..!

(మొదటి పేజీ తరువాయి)

గురువారం ఎన్నిక జరగాల్సి ఉన్నా నలుగురే హాజరవడంతో శుక్రవారానికి వాయిదా పడింది. శుక్రవారం సైతం నలుగుర ఎంపిటీసీలే హాజరవడంతో ఎన్నికను వాయిదా వేస్తున్నట్లు ప్రకటించిన అధికారి.. మళ్లీ ఎప్పుడు నిర్వహించేంది ఎన్నికల కమిషన్ నిర్ణయం ప్రకారం చెబుతామని ప్రకటించారు. ఇదిలా ఉండగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు ఎన్నికలు జరుగుతున్న ప్రదేశానికి శుక్రవారం ఉదయమే చేరుకున్నారు. ఎంపిటిసిలు వి.సువార్తమ్మ, కె.భార్గవి, షేక్ ఖాసింబి, సయ్యద్ మస్తాన్‌బీ మాత్రమే హాజరయ్యారు. మిగిలిన 12 మంది ఎన్నికల్లో పాల్గొనలేదు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎంపీటీసీలు ఓటింగ్‌కు రాకుండా మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అడ్డుకున్నారని, కిరాయి గుండాల ద్వారా వారిని కిడ్నాప్ చేసి హైదరాబాద్‌కు తరలించారని ఆరోపించారు. ఎన్నిక ఎప్పుడు జరిగినా ఉపాధ్యక్ష పదవిని కైవసం చేసుకుంటామన్నారు. తాము ఒక్క ఎంపిటిసిని కూడా ఓటు వేయాలని అడగలేదని, వారే స్వచ్ఛందంగా వచ్చారని అన్నారు. ఇదిలా ఉండగా ఎన్నికను బహిష్కరిస్తున్నట్లు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే.

బాలుణ్ణి చంపిన ఒకరికి జీవిత ఖైదు

ప్రజాశక్తి-గుంటూరు లీగల్

హత్య కేసులో ఒకరికి జీవిత ఖైదు, రూ.10వేలు జరిమాన విధిస్తూ గుంటూరు జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి వై.వి.ఎస్.బి.జి పార్థసారధి శుక్రవారం తీర్పు ఇచ్చారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం... పల్నాడు జిల్లా ముప్పాళ్ల మండలం, గోళ్లపాడుకు చెందిన పఠాన్ సైదాబి, ఆయూబ్‌ఖాన్ దంపతులు టీ బంకు నిర్వహిస్తూ జీవనం సాగించేవారు. వీరికి ఇద్దరు సంతానం కాగా చిన్నకుమారుడు అఫ్రిద్ చాగంటి వారిపాలెం జెడ్పీ హైస్కూల్లో 9వ తరగతి చదువుతు న్నాడు. గోళ్లపాడుకే చెందిన షేక్ పెదబాజీ కుమారుడు కూడా అదే స్కూల్లో చదువుకునే వాడు. వీరిద్దరూ స్నేహితులే. షేక్.పెదబాజీ తమ్ముడైన నాగులా కుమారుడు షేక్.సుబానీ కూడా అదే స్కూల్లో చదువుతున్నాడు. ఈ క్రమంలో షేక్.పెదబాజీ తన తమ్ముడు కుమారుడైన సుబానీకి అఫ్రిద్ చెడు అలవాట్లు నేర్పుతున్నాడని, ఇంకోసారి సుబానీతో తిరిగితే అఫ్రిదిని చంపేస్తానని వారి తల్లిదండ్రుల్ని బెదిరించాడు. 2021 జులై 22న సాయంత్రం ఆరు గంటల సమయంలో అఫ్రిద్ తన ఇంటి వద్ద ఉండగా అదే గ్రామానికి చెందిన షరీఫ్ తన తల్లికి బాగోలేదని, ఆసుపత్రికి తీసుకెళ్లటానికి అఫ్రిదిని తోడు రమ్మని కోరగా అఫ్రిద్ అతని ఇంటికి వెళ్లాడు. వారిద్దరూ ఆటో పిలుద్దామని రోడ్డుపై వేచి ఉండగా, అనుకోని విధంగా అక్కడే ఉన్న లారీ పక్క నుంచి పెదబాజీ వచ్చి అప్రిద్‌ను తిడుతూ, నా తమ్ముడి కుమారుడిని చెడగొడతావా అని అంటుండగా పెదబాజీ కుమారుడు అఫ్రిద్‌ను చేతులు పట్టుకోగా, బాజీ తన చేతుల్లో ఉన్న కత్తితో విచక్షణారహితంగా అఫ్రిద్‌ను పొడిచాడు. అఫ్రిద్ రక్తం మడుగులో కిందపడగా, పెదబాజీ భార్య రక్తం మడుగుపై నీళ్ల పోసింది. ఈ విషయం తెలుసుకున్న అఫ్రిద్ తల్లి ఇతరుల సహాయంతో తన కుమారుడ్ని ఆటోలో నర్సరావుపేటలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించగా అదేరోజు సాయంత్రం చనిపోయాడు. దీంతో అఫ్రిద్ తల్లి సైదాబి ముప్పాళ్ల పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు దర్యాప్తు చేసి కోర్టులో అప్పటి సిఐ బి.నరసింహారావు చార్జిషీటు దాఖలు చేశారు. షేక్.పెద్దబాజీపై నేరం రుజువు కావటంతో న్యాయమూర్తి పైమేర తీర్పు వెలువరించారు. రెండో ముద్దాయి పెదబాజీ భార్య బిబి ఫాతిమాపై కేసు రుజువు కాకపోవటంతో ఆమెపై కేసు కొట్టివేశారు. మూడో ముద్దాయి పెదబాజీ కుమారుడు మైనర్ కావటంతో జువనైల్ కోర్టులో కేసు నడుస్తోంది. ప్రాసిక్యూషన్ తరపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎమ్‌డి.సుల్తాన్ సిరాజుద్దీన్ వాదించారు.

దావా సమను
సి.పి.సి. ఆర్డర్ 5 రూల్ 1 మరియు 5
మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సవిల్ జడ్జి మార్కాపురం వారి కోర్టులో
ఓ.యస్.నెం. 497/2022

బిట్వీన్
దూదేకుల మస్తానమ్మ .... వాది
వర్సెస్
దూదేకుల సాయులు .... ప్రతివాది
టు,
దూదేకుల సాయులు తండ్రి ఖాశిం,
ఎలక్ట్రికల్ మెకానిక్, నివాసం డి.నెం. 15-1-374, 1వ లైను, నెహ్రూనగర్, మాచర్ల గ్రామము మరియు మండలం, పల్నాడు జిల్లా.

పై నెంబరు దావాలోని వాది దావా పరిహారం నిమిత్తం అనగా దావా ప్రామెసరి నోటు బాకీని గూర్చి నీపైన పైకోర్టులో పైనెంబరున దావా ధాఖలు చేసియున్నాడు. ఇందు విషయమై నీకు పలు పర్యాయములు దావా సమన్లు పంపగా అవి నీకు ముట్టని కారణము చేత ఈ దిన పత్రిక సమను ద్వారా నీకు తెలియజేయుటమేమనగా 7-4-2025వ తేదీన ఉదయం 10:30 గంటలకు పై కోర్టులో నీవు స్వయముగా గానీ, వకీలు ద్వారా గాని హాజరై నీకు ఏమైన ఆక్షేపణలు ఉన్నయెడల తెలియజేసుకోవలసినది. లేని యెడల నీ పరోక్ష మందు దావాను విచారించి తీర్మానించబడును

(కోర్టు వారి ఉత్తర్వులతో)
వాయిదా : 7-4-2025
మార్కాపురం

డి.చిన్న హనుమానాయక్
అడ్వకేట్, మార్కాపురం.

గ్రామ పంచాయతీ కార్యాలయము, ఈదులపాలెం
టెండర్ ప్రకటన

ఆర్.ఓ.సి.నెం: నిల్/2025, **తేది 27-03-2025.**

గుంటూరు జిల్లా ప్రత్తిపాడు మండలము ఈదుల పాలెం గ్రామ పంచాయితీకి అవసరమైన ఈ క్రింది ఉదహరించిన సేవలు చేయుటకు గాను మరియు ఈ గ్రామ పంచాయితీకి అవసరమైన ఈ క్రింది సామాన్లు 2025 – 2026 ఆర్థిక సంవత్సరము సప్లై చేయుటకు గాను సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. ఆసక్తి గలవారు వారి సీల్డు టెండర్లను ది. 03-04-25 వ తేది సాయంత్రం 3.00 గంటల లోపు ఈ క్రింది సంతకం దారునికి గాని వారి అనుమతి పొందిన వారికి గాని అందచేయవలసినదిగా కోరటమైనది సకాలంలో రాని టెండర్లు ధరావత్తు లేని టెండర్లు స్వీకరించ బడవు ఇతర వివరాలు కార్యాలయ పని వేళల యందు అడిగి తెలుసుకొనవచ్చును.

షెడ్యూలు

వ నెం	2025-26 సంవత్సరమునకు చేయవలసిన పనులు	ధరావత్తు
1.	ఈ గ్రామ పంచాయితీకి 2025-2026 ఆర్థిక సంవత్సరమునకు అవసరమైన పి. హెచ్ సామాన్లు సప్లయ్ చేయుట (శ్రీయుత జిల్లా కలెక్టర్, గుంటూరు వారు నిర్దేశించిన రేట్లు ప్రకారం)	100/-
2.	ఈ గ్రామ పంచాయితీకి 2025-2026 ఆర్థిక సంవత్సరమునకు అవసరమైన PWS సామాన్లు సప్లయ్ చేయుట	200/-
3.	ఈ గ్రామ పంచాయితీకి 2025-26 ఆర్థిక సంవత్సరమునకు అవసరమైన పంపు సామాన్లు సప్లయ్ చేయుట	200/-
4.	ఈ గ్రామ పంచాయితీకి 2025-26 ఆర్థిక సంవత్సరమునకు అవసరమైన స్టేషనరీ సామాన్లు సప్లయ్ చేయుట	200/-
5.	ఈ గ్రామ పంచాయితీకి 2025-26 ఆర్థిక సంవత్సరమునకు అవసరమైన ఎలెక్ట్రికల్ సామాన్లు సప్లయ్ చేయుట (శ్రీయుత జిల్లా కలెక్టర్, గుంటూరు వారు నిర్దేశించిన రేట్లు ప్రకారం)	200/-

స్థలము :- ఈదులపాలెం
తేది :-27-3-2025

సం॥ ఎం.పాండురంగ
పంచాయతీ కార్యదర్శి,
ఈదులపాలెం గ్రామపంచాయతీ.

టెండరు ప్రకటన

గుంటూరు జిల్లా, కొల్లిపర మండలం, చివలూరు గ్రామం శ్రీ రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానమునకు సంబందించిన ఈక్రింది తెలిపిన పనులకు గాను రిజిస్టరు కాంట్రాక్టర్ల నుండి సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. సదరు పనులకు గాను టెండరు షెడ్యూలున్నను ది. 01-04-2025 నుండి ది.16-04-2025 సాయంత్రం గం. 4-00లు వరకు శ్రీ ఓంకార ఆశ్రమము ఆఫీసు నందు పొందవచ్చును. టెండరు ధరకాస్తుతో పాటు టెండరు ధరావత్తు పైకము డి.డి. గాని నగదు గాని చెల్లించి రశీదును పొంది ఇందుతో జతపరచవలెను. పూర్తి చేసిన టెండర్లు ది.17-04-2025 ఉదయం 12-00లు వరకు స్వీకరించబడి ఆదే రోజు సాయంత్రం గం.3-00లకు సీల్డు టెండర్లును కార్యనిర్వహణాధికారి వారిచే తెరువబడును. పూర్తి వివరముల కొరకు కార్యనిర్వహణాధికారి కార్యాలయము నందు పనిదినములలో సంప్రదించగలరు.

పని పేరు	అంచనా	టెండరువిలువ	ధరావత్తు	పనిపూర్తి చేయుకాలము
ప్రహరీగోడ నిర్మాణం	2,00,000/-	2,000/-	షెడ్యూలు ఖరీదు 500/-	1 నెల

చివలూరు
తేది: 28-03-2025.

ఇట్లు,
సం॥ ఎ.శ్రీనివాసరెడ్డి,
కార్యనిర్వహణాధికారి. సెల్ : 9704399272

గ్రామ పంచాయితీ కార్యాలయం, గొడవర్రు
టెండరు నోటీసు

ఆర్ ఓ సి నెం: **తేదీ :28/03/2025.**

గుంటూరు జిల్లా , దుగ్గిరాల మండలం, గొడవర్రు గ్రామపంచాయతీకి అవసరమైన ఈ క్రింది నుదహరించిన సేవలు చేయుటకు గాను, మరియు ఈ గ్రామ పంచాయతీకి అవసరమైన ఈ క్రింది సామాన్లు 2025-2026 ఆర్థిక సంవత్సరమునకు సప్లై చేయుటకు గాను సీల్డ్ టెండర్లు కోరబడుచున్నవి. ఆసక్తి గలవారు వారి సీల్డ్ టెండర్లును ది. 29/03/2025 వ తేదీ సాయంత్రం 3 గంటల లోపు ఈ క్రింది సంతకం దారునికి గాని, వారి అనుమతి పొందిన వారికి గాని,అందజేయవలసినదిగా కోరడమైనది . సకాలంలో రాని టెండర్లు , ధరావత్తు లేని టెండర్లు స్వీకరించబడవు. ఇతర వివరములు ఈ కార్యాలయము పని వేళల యందు అడిగి తెలుసుకోవచ్చును.

వ.నెం.	2025 - 2026 సంవత్సరమునకు చేయవలసిన పనుల వివరములు	ధరావత్తు రూ.
1)	2025-2026 సం॥నకు గాను పబ్లిక్ హెల్త్ సామాన్లు సరఫరా చేయుట.	రూ.200.00
2)	2025-2026 సం॥నకుగాను మంచినీటి పంపుల విడి భాగాలు సరఫరా చేయుట	రూ. 200.00
3)	2025-2026 సం॥నకు గాను స్టేషనరీ సామాన్లు సరఫరా చేయుట.	రూ. 200.00

సం॥ కె.శివశంకరరావు, పంచాయితీ కార్యదర్శి,
గ్రామపంచాయితీ, గొడవర్రు, దుగ్గిరాల మండలం.

గ్రామ పంచాయితీ కార్యాలయం, పెదకొండూరు
టెండరు నోటీసు

ఆర్ ఓ సి నెం: **తేదీ :28/03/2025.**

గుంటూరు జిల్లా, దుగ్గిరాల మండలం, పెదకొండూరు గ్రామపంచాయతీకి అవసరమైన ఈ క్రింది నుదహరించిన సేవలు చేయుటకు గాను, మరియు ఈ గ్రామ పంచాయతీకి అవసరమైన ఈ క్రింది సామాన్లు 2025-2026 ఆర్థిక సంవత్సరమునకు సప్లై చేయుటకు గాను సీల్డ్ టెండర్లు కోరబడుచున్నవి. ఆసక్తి గలవారు వారి సీల్డ్ టెండర్లును ది. 29/03/2025 వ తేదీ సాయంత్రం 3 గంటల లోపు ఈ క్రింది సంతకం దారునికి గాని, వారి అనుమతి పొందిన వారికి గాని,అందజేయవలసినదిగా కోరడమైనది . సకాలంలో రాని టెండర్లు , ధరావత్తు లేని టెండర్లు స్వీకరించబడవు. ఇతర వివరములు ఈ కార్యాలయము పని వేళల యందు అడిగి తెలుసుకోవచ్చును.

వ.నెం.	2025 - 2026 సంవత్సరమునకు చేయవలసిన పనుల వివరములు	ధరావత్తు రూ.
1)	2025-2026 సం॥నకు గాను పబ్లిక్ హెల్త్ సామాన్లు సరఫరా చేయుట.	రూ. 200.00
2)	2025-2026 సం॥నకుగాను మంచినీటి పంపుల విడి భాగాలు సరఫరా చేయుట	రూ. 200.00
3)	2025-2026 సం॥నకు గాను స్టేషనరీ సామాన్లు సరఫరా చేయుట.	రూ. 200.00
4)	2025-2026 సం॥నకు గాను స్వీపరు పోస్టు-1	రూ. 50.00
5)	2025-2026 సం॥నకు గాను ఎలక్ట్రిషియన్ పోస్టు-1	రూ. 50.00
6)	2025-2026 సం॥నకు గాను పంపు మెకానిక్ పోస్టు-1	రూ. 50.00

సం॥ ఊకోటి వెంకటేశ్వర్లు, పంచాయితీ కార్యదర్శి,
గ్రామపంచాయితీ, పెదకొండూరు, దుగ్గిరాల మండలం.

గ్రామ పంచాయితీ కార్యాలయం, వీర్లపాలెం
టెండరు నోటీసు

ఆర్ ఓ సి నెం: **తేదీ :28/03/2025.**

గుంటూరు జిల్లా, దుగ్గిరాల మండలం, వీర్లపాలెం గ్రామపంచాయతీకి అవసరమైన ఈ క్రింది నుదహరించిన సేవలు చేయుటకు గాను, మరియు ఈ గ్రామ పంచాయతీకి అవసరమైన ఈ క్రింది సామాన్లు 2025-2026 ఆర్థిక సంవత్సరమునకు సప్లై చేయుటకు గాను సీల్డ్ టెండర్లు కోరబడుచున్నవి. ఆసక్తి గలవారు వారి సీల్డ్ టెండర్లును ది. 29/03/2025 వ తేదీ సాయంత్రం 3 గంటల లోపు ఈ క్రింది సంతకం దారునికి గాని, వారి అనుమతి పొందిన వారికి గాని,అందజేయవలసినదిగా కోరడమైనది. సకాలంలో రాని టెండర్లు , ధరావత్తు లేని టెండర్లు స్వీకరించబడవు. ఇతర వివరములు ఈ కార్యాలయము పని వేళల యందు అడిగి తెలుసుకోవచ్చును.

వ.నెం.	2025 - 2026 సంవత్సరమునకు చేయవలసిన పనుల వివరములు	ధరావత్తు రూ.
1)	2025-2026 సం॥నకు గాను పబ్లిక్ హెల్త్ సామాన్లు సరఫరా చేయుట.	రూ.200.00
2)	2025-2026 సం॥నకుగాను మంచినీటి పంపుల విడి భాగాలు సరఫరా చేయుట	రూ. 200.00
3)	2025-2026 సం॥నకు గాను స్టేషనరీ సామాన్లు సరఫరా చేయుట.	రూ. 200.00

సం॥ ఎన్.నరేంద్రప్రసాద్, పంచాయితీ కార్యదర్శి,
గ్రామపంచాయితీ, వీర్లపాలెం, దుగ్గిరాల మండలం.

బహిరంగ ప్రకటన

యంపరాల రాజకుమారి భర్త నారాయణరావు లేమల్లె గ్రామం, అమరావతి మండలం, పల్నాడు జిల్లా.డి నెం. 230-28కి సంబంధించిన 1.10 సెంట్ల విస్తీర్ణం గల భూమి నెమలికల్లు గ్రామం, అమరావతి మండలం, పల్నాడు జిల్లాలో ఉంది. లేమల్లె గ్రామం నుండి అమరావతి వెళుతుండగా పొలం యొక్క ఒరిజినల్ రిజిస్టర్ సేల్ డిడ్ డాక్యుమెంట్ లు 9497/2023 సంబందించినవి 15.06.2023..డి.నెం 230-28కి సంబందించిన 1.10 సెంట్లు విస్తీర్ణ డాక్యుమెంట్‌లను పోగొట్టుకున్నాను. కావున ఎవరికైనా ఈ పత్రాలు దొరికినట్లయితే దయచేసి ఈ చిరునామాకు ఫోన్ 9393768889 చేయగలరు. లేదా అమరావతి పోలీస్ స్టేషన్ కు అందజేయగలరు. అట్లు కాకుండా సదురు డాక్యుమెంట్లు ఎవరికైనా దొరికి వాటిని దుర్వినియోగపరిస్తే చట్టపరంగా నేను తీసుకొను చర్యలకు బాద్యులగుదురని తెలియజేయడమైనది.

మహారాజశ్రీ అద్దంకి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I. A. No: 2011/2024
I. A. No: 2012/2024
I. A. No: 2010/2024
IN
I. A. No:679/2018
IN
O. S. No: 54/2010

Between :
గుంటి ఏసమ్మ ..... పిటిషనరు/3rdపార్టీ/ ప్రపోజ్డ్ 2వవాది

Vs

గుంటి నాంచారమ్మ వగైరాలు ..... రెస్పాండెంట్లు/ వాది /2,3 ప్రతివాదులు/ ప్రపోజ్డ్ రెస్పాండెంట్స్ 4,5

To

1.సింహాద్రి అంకాలమ్మ D/o లేటు అంజిరెడ్డి (వురఫ్) వెంకటరెడ్డి (4వ రెస్పాండెంట్)
2.సింహాద్రి శివారెడ్డి S/o లేటు అంజిరెడ్డి (వురఫ్) వెంకటరెడ్డి (5 వ రెస్పాండెంట్)
4మరియు 5 రెస్పాండెంట్లు
R/o Door No 4-7-49, చాగంటిసామిరెడ్డి రోడ్డు, కొరిటిపాడు, గుంటూరు టౌన్, గుంటూరు జిల్లా, గుంటూరు (డిఎంసి.)

పై నంబరు దావాను వాది దావా పరిహారములు పొందు నిమిత్తం దాఖలు చేస యున్నారు. సదరు దావాలోని వాది దావా షెడ్యూల్ ఆస్తిని ఈనెంబరు పిటిషనరు పేరున రిజిస్టర్ చేసినందున ఈదావాలో పిటిషనరును పార్టీగా చేర్చుమని దాఖలు చేసిన ఆర్డర్ 1రూల్ 10 సిపిసి పిటిషనులో 2వ రెస్పాండెంట్‌గా చూపబడిన సింహాద్రి వెంకట రామాంజమ్మ గారు పిటిషన్ పెండింగులో ఉండగా మరణించినందున ఆమె కుమార్తె, 2 వ కుమారులైన/ రెస్పాండెంట్లు 4,5 నంబర్ల వారైనా మిమ్ము మిగతా వారసునితోపాటు వారసులైన మిమ్ములను I.A.No: 2011/2024 నంబరున ఆర్డర్ 22 రూల్ 4 సిపిసి ప్రకారం చనిపోయిన 2వ రెస్పాండెంట్‌కు వారసులుగా చేర్చమని దాఖలు కాబడిన ఈనెంబరు పిటిషనులో 4,5 రెస్పాండెంట్లుగా చూపబడిన మీరు, అటులనే I.A. No:2012/2024 నంబరును ఆర్డర్ 22 రూల్ 9 సిపిసి ప్రకారం చనిపోయిన రెండవ రెస్పాండెంట్ కి వారసులను ఈ దావాలో / ఈపిటిషన్‌లో చేర్చుటకు జరిగిన కాల యాపనకు సంబంధించి ఎబెట్ మెంట్ ఆర్డర్ ను సెట్- ఎసైడ్ చేయమని కోరుచూ పిటిషనరు దాఖలు చేసిన ఈపిటీషనులో 4,5రెస్పాండెంట్లుగా చూపబడిన మీరు, మరియు I.A. No: 2010/2024 నంబరున సెక్షన్ 5 లిమిటేషన్ యాక్ట్ ప్రకారం ఎబెట్ మెంట్ ఆర్డర్ సెట్-ఎసైడ్ చేయమని కోరుచు దాఖలు చేయవలసిన పిటిషను గురించి జరిగిన ఆలస్యమును కండోన్ చేయమను కోరుచూ పిటిషనరు దాఖలు చేసిన ఈనెంబరు పిటిషనులోను 4,5 రెస్పాండెంట్లుగా చూపబడిన మీరు ఈ విషయమై మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపినప్పటికీ తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ పత్రిక ప్రకటన ద్వారా నోటీసులు మీకు జారీ చేయవలసినదిగా శ్రీ కోర్టు వారు ఉత్తర్వులు ఇచ్చిఉన్నారు. ఇందు నిమిత్తమై మీకు ఏమైనా అభ్యంతరములు ఉన్న యెడల 03-04-2025వ తేది ఉదయం 10.30 ని.లకు వాయిదా వేసియున్నందున పైకోర్టు వారి ఎదుట స్వయముగా గాని వకీల్ ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలపవలెను. లేనియెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడునని ఇందుమూలంగా మీకు తెలియజేయడమైనది

// శ్రీ కోర్టు ఉత్తర్వుల మేరకు //

అద్దంకి **ఇట్లు**
తేది : 27-03-2025 **పంచాగ్నుల రమేష్**
పిటీషనరు తరపు అడ్వకేట్, అద్దంకి
బాపట్ల జిల్లా,
సెల్ : 99487 88290

గ్రాఫిక్స్‌తో మాయ చేస్తున్న చంద్రబాబు

ప్రజాశక్తి– తాడేపల్లి

2014– 2019 సంవత్సరంలో చంద్ర బాబు పాలన గ్రాఫిక్స్ తోనే ముగిసిందని, ప్రస్తుతం కూడా గ్రాఫిక్స్ తోనే మాయ చేయాలని చూస్తున్నారని వైసీపీ మంగళగిరి నియోజకవర్గ కన్వీనర్ రెడ్డి వేమారెడ్డి ఎద్దేవా చేశారు. శుక్రవారం తాడేపల్లి అంజిరెడ్డి భవన్లో తాడేపల్లి రూరల్, మరియు పట్టణ కమిటీ సమావేశాలు అమరా నాగయ్య, బుర్ర ముక్కు వేణుగోపాల స్వామి రెడ్డి అధ్యక్షతన జరిగాయి. ఈ సందర్భంగా వేమారెడ్డి మాట్లాడుతూ కూటమ్ ప్రభుత్వం పై 9 నెలల కాలం లోనే పూర్తి వ్యతిరేకత వచ్చిందని విమర్శించారు. ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు మాట్లాడుతూ ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసిపికి మెజార్టీ వచ్చిన సంగతిని ప్రజల నాడిని తెలియజేస్తుందని చెప్పారు. చంద్రబాబు పాలనలో రాష్ట్రం వెనక్కి వెళు తుందని విమర్శించారు.

నశీర్ అహమ్మద్ కు ' కళారత్న' పురస్కారం

ప్రజాశక్తి– తాడేపల్లి : ప్రముఖ చరిత్రకారులు, బహుగ్రంథ రచయిత ప్రస్తుత పిడుగురాళ్ల నివాసి సయ్యద్ నశీర్ అహమ్మద్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏడాది ఉగాది సందర్భంగా ప్రకటిస్తున్న "కళారత్న" పురస్కారానికి ఎంపిక య్యారు. ఈమేరకు శుక్రవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మక , సంస్కృతి సమితి ముఖ్య కార్యనిర్వ హణాధికారి శ్రీ మల్లికార్జునరావు నుండి నశీర్ అహమ్మద్ వర్తమానం అందుకున్నారు భారత స్వాతంత్ర్యోద్య మంలో భారతీయ ముస్లింలు నిర్వహించిన పాత్రను వివరిస్తూ గత మూడు దశాబ్దాలుగా కృషి చేస్తున్న నశీర్ తెలుగులో 25 పరిశోధనాత్మక చరిత్ర గ్రంథాలను రచించి వెలువరించారు. ఈ గ్రంథాలు ఆంగ్లం, ఉర్దూ, హిందీ, తమిళం, కన్నడం, గుజరాతి భాషలలో అనువదించబడి వెలువడ్డాయి. ఈ పురస్కారం క్రింద రూ. 50,000 నగదు, జ్ఞాపికతో నశీర్ అహమ్మద్‌ను మార్చి 30న రాష్ట్ర రాజధాని అమరావతిలో ఉగాది ఉత్సవాల్లో ముఖ్య మంత్రి చంద్రబాబు సత్కరించనున్నారు.

IN THE COURT OF THE HON'BLE II ADDL. DISTRICT JUDGE AT PRODDATUR YSR KADAPA DISTRICT.
O.S.No. 15/2022

Between:
Putta Sudhakar Yadav. ...Plaintiff.
AND
Shaik Akbar Ali and others. ...Defendants 1 to 3.

To,
Mr.B.Vijay Kumar, Aged about 60 yrs, Occ: Deputy Superintendent of Police, DGP Office, A.P.Police Head Quarters, Mangalagiri, Andhra Pradesh – 522502.

Please take notice that the above case vide **O.S.No.15/2022** has been filed against you for recovery of Damages to the tune of Rs.5Crores and the same is posted to **02-04-2025** for your appearance in the Court at **10:30**am in person or through Advocate. If you fail to attend the Court on that date, the matter will be heard and decided ex-parte.

///BY ORDER OF THE COURT///

Sd/-
SYED SARDAR
(AP-1690/1999) ADVOCATE.
R/o: H.No.8-3-228/368, Rahmath Nagar, Yousufguda, Hyderabad, Telangana – 500045.
Contact No. 7702140739.
Place: Hyderabad.

IN THE COURT OF THE II JUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURT AT: HYDERABAD
O.S. No. 5197 of 2023

Between:-
Union Bank of India [A Govt. of India undertaking] [Formerly] Andhra Bank, Credit Card Division, Koti, Hyderabad, rep.by its Sr.Manager(Law)&Authorized Officer, ...Plaintiff
And
Sri.G.Pitchaiah,, ...Defendant

To
Sri.G.Pitchaiah, S/o.Guravaiah, Aged about 50 Years, Occ: Busines, R/o.D.No. 9-11-109, Khan Building, Near Gandhi Statue, Kothapet, Guntur, A.P-522001

Take Notice that the above mentioned Suit is filed against you for recovery of a sum of Rs 1,85,163-27ps wards utilization of Credit card. The above mentioned Suit is posted for your appearance on 01-05-2025.

In case of your failure to attend before the Court on 01-05-2025 at 10-30 A.M. either in person or through a Counsel the matter will be decided in your absence by setting you exparte.

(BY ORDER OF THE COURT)
T.Bhagya Raju & Associate
Advocates,
Counsel for the Plaintiff,
Flat No.402, Nirmal Ratna Aprts,
Opp: R.S.Brothers, Chandanagar,
Gangaram Village, HYDERABAD-50.

టెండరు ప్రకటన

గుంటూరు జిల్లా, తెనాలి పట్టణము, బుర్రిపాలెం రోడ్డులోని శ్రీ ఓంకార ఆశ్రమమునకు సంబందించిన ఈక్రింది తెలిపిన పనులకు గాను రిజిస్టరు కాంట్రాక్టర్ల నుండి సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. సదరు పనులకు గాను టెండరు షెడ్యూలున్నను ది.01-04-2025 నుండి ది.16-04-2025 సాయంత్రం గం. 4-00లు వరకు శ్రీ ఓంకార ఆశ్రమము ఆఫీసు నందు పొందవచ్చును. టెండరు ధరకాస్తుతో పాటు టెండరు ధరావత్తు పైకము డి.డి. గాని నగదు గాని చెల్లించి రశీదును పొంది ఇందుతో జతపరచవలెను. పూర్తి చేసిన టెండర్లు ది.17-04-2025 ఉదయం 12-00లు వరకు స్వీకరించబడి ఆదే రోజు సాయంత్రం గం.4-00లకు సీల్డు టెండర్లును కార్యనిర్వహణాధికారి వారిచే తెరువబడును. పూర్తి వివరముల కొరకు కార్యనిర్వహణాధికారి కార్యాలయము నందు పనిదినములలో సంప్రదించగలరు.

పని పేరు	అంచనా	టెండరువిలువ	ధరావత్తు	పనిపూర్తి చేయుకాలము
ప్రహరీగోడ నిర్మాణం	5,00,000/-	3,000/-	షెడ్యూలు ఖరీదు 500/-	1 నెల

తెనాలి
తేది: 28-03-2025.

ఇట్లు,
సం॥ ఎ.శ్రీనివాసరెడ్డి,
కార్యనిర్వహణాధికారి. సెల్ : 9704399272

గ్రామ పంచాయితీ కార్యాలయం, వీరనాయకునిపాలెం
టెండరు నోటీసు

ఆర్ ఓ సి నెం:04/2025 **తేదీ :28/03/2025.**

గుంటూరు జిల్లా, చేబ్రోలు మండలం, వీరానాయకునిపాలెం గ్రామపంచాయతీకి అవసరమైన ఈ క్రింది నుదహరించిన ఈ గ్రామ పంచాయతీకి అవసరమైన ఈ క్రింది సామాన్లు 2025 – 2026 ఆర్థిక సంవత్సరమునకు సప్లై చేయుటకు గాను , సీల్డ్ టెండర్లు కోరబడుచున్నవి . ఆసక్తి గలవారు వారి సీల్డ్ టెండర్లును ది.08/04/2025 వ తేదీ సాయంత్రం 3 గంటల లోపు ఈ క్రింది సంతకం దారునికి గాని, వారి అనుమతి పొందిన వారికి గాని,అందజేయవలసినదిగా కోరడమైనది . సకాలంలో రాని టెండర్లు, ధరావత్తు లేని టెండర్లు స్వీకరించబడవు. ఇతర వివరములు ఈ కార్యాలయము పనివేళలయందు అడిగి తెలుసుకోవచ్చును.

వ.నెం.	2025 - 2026 సంవత్సరమునకు చేయవలసిన పనుల వివరములు	ధరావత్తు రూ.
1)	2025 – 2026 వ సంవత్సరమునకు గాను గ్రామపంచాయతీకి అవసరమగు ప్రజారోగ్య సామాన్లు సరఫరా చేయుట.	రూ.100.00
2)	2025 – 2026 సంవత్సరమునకు గాను గ్రామపంచాయతీకి అవసరమైన ఎలక్ట్రికల్ సామాన్లు సరఫరా చేయుట.	రూ. 100.00
3)	2025 – 2026 వ సంవత్సరమునకు గాను గ్రామపంచాయతీకి అవసరమైన పి డబ్లియు ఎస్ సామాన్లు సరఫరా చేయుట.	రూ. 100.00
4)	2025 – 2026 సంవత్సరమునకు గాను గ్రామపంచాయతీకి అవసరమైన స్టేషనరీ సామాన్లు సరఫరా చేయుట.	రూ.100.00.

సం॥ వి.సుజన, పంచాయితీ కార్యదర్శి,
గ్రామపంచాయితీ, వీరనాయకునిపాలెం

విఆర్ఎల రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి

ప్రజాశక్తి - అమరావతి

విజయవాడలో వచ్చేనెల 5న నిర్వహించే విఆర్ఎల రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం జిల్లా అధ్యక్షులు షేక్ బందగీ సాహెబ్ కోరారు. ఈ మేరకు మండల కేంద్రమైన అమరావతిలో విఆర్ఎల సమావేశాన్ని సంఘం మండల అధ్యక్షులు రాజు అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. బందగీ సాహెబ్, సిఐటియు మండల ప్రధాన కార్యదర్శి సూరిబాబు మాట్లాడుతూ విఆర్ఎలకు ఎనిమిదేళ్లుగా జీతాలు పెంచలేదని, ప్రమోషన్లు ఇవ్వలేదని అన్నారు. తెలంగాణలో విఆర్ఎలకు పే స్కేలు అమలు చేస్తున్నారని, ఇక్కడా అమలు చేయాలని కోరారు. దీంతోపాటు ఇతర సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ మేరకు కరపత్రాన్ని ఆవిష్కరించారు. గణేష్, కరిముల్లా, కోటేశ్వరరావు, సువార్త, ఖాదర్ బి, సుభాని పాల్గొన్నారు.

వైస్ ఎంపిపి ఎన్నికకు ఒక్కరే ఎంపిటిసి

కోరం లేక మరోసాయి వాయిదా

ప్రజాశక్తి - కారంపూడి

కారంపూడి మండల వైస్ ఎంపిపి ఎన్నిక రెండవ రోజు కూడా వాయిదా పడింది. మండలంలో 14 మంది ఎంపీటీసీలకుగాను పేటసన్నేగండ్ల ఎంపీటీసీ గాడిపత్రి.రమాదేవి ఒక్కరే హాజరుకావడంతో కోరం లేక ఎన్నికను వాయిదా వేసినట్లు ఎన్నికల అధికారి లింగమూర్తి, ఎంపీడిఓ శ్రీనివాసరెడ్డి తెలిపారు. ప్రత్యేక సమావేశం 11 గంటలకు ప్రారంభం కాగా 12గంటల వరకు వేచి చూసినప్పటికి సభ్యులు హాజరు కాకపోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. దీనికి సంబంధించిన నివేదికను పల్నాడు జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు, రాష్ట్ర ఎన్నికల కమిషన్‌కు నివేదిక సమర్పిస్తామని, తదుపరి ఎన్నికల తేదీని ఎన్నికల కమిషన్ ప్రకటిస్తుందని తెలిపారు.

వెంకట సుబ్బారావుకు జాతీయ ప్రతిభా అవార్డు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా



రొంపిచర్ల మండలంలో సంతగుడిపాడు గ్రామానికి చెందిన కవి, రచయిత అచ్చుల వెంకట సుబ్బారావుకు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జాతీయ ప్రతిభా అవార్డు లభించిందని శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సౌత్రన్ ప్రైవేట్ లెక్చరర్స్ - టీచర్స్ ఆర్గనైజేషన్ వారు ఈ అవార్డు ప్రకటించారని అన్నారు. 40 ఏళ్లుగా ఉపాధ్యాయునిగా, సాహిత్య రంగంలో కవి, రచయితగా సేవలందించినందుకు ఈ అవార్డు ప్రకటించారన్నారు. వచ్చే నెల 13న గుంటూరులోని వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో జరిగే సభలో ఈ అవార్డు బహుకరిస్తారన్నారు.

4న మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి - వెల్దుర్తి

మండల పరిషత్ సర్వసభ్య సమావేశం వెల్దుర్తిలోని మండల పరిషత్ కార్యాలయంలో వచ్చేనెల 4వ తేదీన నిర్వహిస్తామని ఎంపీడీవో ప్రసాదరావు శుక్రవారం తెలిపారు. తాగునీరు, ఉపాధి హామీ పథకం, గృహ నిర్మాణం, తదితర అంశాలపై సమీక్ష ఉంటుందని, ఎంపీటీసీలు, సర్పంచులు, కో-ఆప్షన్ మెంబర్లు, మండల స్థాయి ఉద్యోగులు అందరూ తప్పకుండా హాజరు కావాలని కోరారు.



చిలకలూరిపేటలో ధర్నా, మాచర్లలో వినతిపత్రం ఇస్తున్న నాయకులు

అప్పుడు పగలగొట్టాలని.. ఇప్పుడు నోరు మెదపరేం..

మంత్రి లోకేష్‌కు సిపిఎం ప్రశ్న - విద్యుత్ స్మార్ట్ మీటర్ల ఏర్పాటు, బిల్లుల భారాలపై నిరసనలు

ప్రజాశక్తి - చిలకలూరిపేట

వ్యవసాయ పంపు సెట్లకు స్మార్టు మీటర్లు బిగిస్తే వాటిని పగులగొట్టాలని యువగళం పాదయాత్రలో పిలుపునిచ్చిన లోకేష్ ఇప్పుడు ఎందుకు నోరు మెదపడం లేదని సిపిఎం నాయకులు నిలదీశారు. స్మార్ట్ మీటర్ల ఏర్పాటుతోపాటు విద్యుత్ ఛార్జీల భారాలకు వ్యతిరేకంగా సిపిఎం ఆధ్వర్యంలో స్థానిక ఆర్‌టిసి బస్టాండ్ వద్ద గల విద్యుత్ శాఖ ప్రధాన కార్యాలయం ఎదుట శుక్రవారం ధర్నా చేశారు. ఈ సందర్భంగా సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై.రాధాకృష్ణ మాట్లాడుతూ గత ప్రభుత్వం వేసిన విద్యుత్ భారాలను తగ్గిస్తామని ఎన్నికలకు ముందు చెప్పిన కూటమి ఆ మాటను నిలబెట్టుకోకపోగా ఇంకా భారాలు వేస్తోందని, స్మార్ట్ మీటర్ల బిగింపును వేగవంతం చేసిందని విమర్శించారు. సెకితో ఒప్పందాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం డిఇ ఏడుకొండలుకు వినతిపత్రం ఇచ్చారు. సిపిఎం పట్టణ కార్యదర్శి పి.వెంకటేశ్వర్లు, ఎస్.బాబు, ఎస్.కృపారావు, టి.ప్రతాప్‌రెడ్డి, జె.రాజశేఖర్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - మాచర్ల

స్మార్ట్ మీటర్ల బిగింపును వెంటనే నిలిపివేయాలని కోరుతూ స్థానిక విద్యుత్ శాఖ ఇఇ కార్యాలయం వద్ద సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. సిపిఎం డివిజన్ కార్యదర్శి బండ్ల మహేష్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలో ఇచ్చినట్లుగా రాష్ట్రంలో స్మార్ట్ మీటర్ల బిగింపును నిలిపివేయాలన్నారు. ప్రజలపై మోపుతున్న విద్యుత్ అదనపు భారాలను తగ్గించాలన్నారు. విద్యుత్ వినియోగ యూనిట్ చార్జీల కంటే పరోక్షంగా వసూలు చేస్తున్న మొత్తం రెట్టింపు కంటే అధికంగా ఉందన్నారు. గత ప్రభుత్వం విద్యుత్ బిల్లుల రూపంలో ప్రజలపై భారం వేయటం వలన అడ్రస్ లేకుండా పోయిందని గుర్తు చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం ఇఇ ఎన్.శింగయ్యకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో వై.సురేష్, కె.వెంకటరత్నం, ఎం.శోభన్‌కుమార్, వి.వెంకటరావు, ఎస్.రాజు, జ్యోతిష్‌కుమార్, రాఘవేంద్ర, బి.శ్రీను పాల్గొన్నారు.

పారిశుధ్య సమస్య ఎక్కడుంటే అక్కడికి వెళ్లండి

సచివాలయ సిబ్బందిపై ఫిర్యాదులు వస్తున్నాయ్.. సమావేశం పెట్టండి.. : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-సత్తెనపల్లి

సత్తెనపల్లి పట్టణంలో పారిశుధ్య సమస్యలు తలెత్తితే ఉపేక్షించబోమని, సమస్య ఎక్కడ ఉంటే అక్కడ అధికారులు జోక్యం చేసుకుని వెంటనే పరిష్కరించాలని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ ఆదేశించారు. మున్సిపల్ కౌన్సిల్ సమావేశం శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని మీటింగ్ హాల్లో చైర్ పర్సన్ చలంచర్ల లక్ష్మీ తులసి అధ్యక్షతన జరిగింది. ఎక్స్ అఫీషియో సభ్యుని హోదాలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. జనసేన పార్టీ కౌన్సిలర్ సుమన్ మాట్లాడుతూ పట్టణ ప్రజలు ఈకెవైసి విషయంలో ఇబ్బంది పడుతున్నారని, ఈ నెల ఆఖరు వరకే సమయం ఉందని చెప్పారు. ఎమ్మెల్యే స్పందిస్తూ తహశీల్దార్‌తో తాను మాట్లాడతానని, సర్వర్ విషయంపై జిల్లా కలెక్టర్‌తో చర్చిస్తామని అన్నారు. టిడిపి కౌన్సిలర్ సదనం సత్యవాణి మాట్లాడుతూ బస్‌స్టాండ్ ప్రాంతంలోని ఆర్టీసీ కార్యాలయం ముందు అనధికార నిర్మాణాలు, పబ్లిక్ స్థలాల్లో అక్రమంగా ఆక్రమించి నిర్మిస్తుంటే పట్టణ ప్రణాళిక అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. ఆస్తి పన్ను వేస్తున్నారో లేదా అని అడిగారు. కమిషనర్ మాట్లాడుతూ అధికారులతో కలిసి పర్యవేక్షిస్తానని చెప్పారు. వైస్ చైర్మన్ కోటేశ్వర నాయక్ మాట్లాడుతూ పట్టణంలోని అన్ని కాల్వల్లో పూడిక తీత తీయాలన్నారు. వైసీపీ కౌన్సిలర్ కుకుట్ల లక్ష్మీ మాట్లాడుతూ 11వ సచివాలయ అధికారుల తీరు బాగోలేదని, ఇష్టారాజ్యంగా సెలవులు పెడుతున్నారని, ప్రజలకు సేవలు అందించడంలో విఫల మవుతున్నారని, ఇళ్ల స్థలాల విషయంలో ప్రజలు అనేక ఇబ్బందులు పడ్తున్నారని అన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇళ్ల స్థలాలు ఉండి ఇల్లు కట్టుకునేవారికి ఇల్లు మంజూరు చేస్తామన్నారు. సచివాలయం సిబ్బందిపై ఫిర్యాదులు ఎక్కువగా వస్తున్నాయని, వారితో తక్షణమే మీటింగ్ ఏర్పాటు చేయాలని, తానూ హాజరవుతానని కమిషనర్‌ను ఆదేశించారు. అనంతరం అజెండాలోని అంశాలనన్నింటినీ కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదించింది. ఈనెల 31న ఉద్యోగ విరమణ చేయనున్న మున్సిపల్ మేనేజర్ సాంబశివరావును ఎమ్మెల్యే సత్కరించారు.

సైన్స్ పరీక్షకు 98.70 శాతం హాజరు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పల్నాడు జిల్లాలో శుక్రవారం జరిగిన పదో తరగతి బయోలాజికల్ సైన్స్ పరీక్షలకు 98.70 శాతం మంది విద్యార్థులు హాజరయ్యారు. జిల్లా వ్యాప్తంగా 128 సెంటర్లలో పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరిగినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి ఎల్.చంద్రకళ తెలిపారు. మొత్తం 25,690 మంది విద్యార్థులకు గాను 25,347 మంది హాజరయ్యారన్నారు. 22 సిట్టింగ్ స్క్వాడ్లు, 13 ఫ్లైయింగ్ స్క్వాడ్లు పరీక్షలను పర్యవేక్షించారని, మాస్ కాపీయింగ్‌కు ఆస్కారం లేకుండా నిర్వహించామని చెప్పారు. పరీక్షా కేంద్రాల వద్ద తాగునీరు, నిరంతరం విద్యుత్ సరఫరా, వైద్య సిబ్బందిని నియమించామన్నారు.

ఇకెవైసిపిపై తహశీల్దార్ పరిశీలన

ప్రజాశక్తి - యడ్లపాడు

రేషన్ కార్డుల ఇకెవైసిని మండల కేంద్రమైన యడ్లపాడులో తహశీల్దార్ జె.విజయశ్రీ, సివిల్ సప్లయీస్ డిప్యూటీ తహశీల్దార్ ఎన్.అనురాధ శుక్రవారం పరిశీలించారు. 31వ తేదీలోగా ప్రక్రియను పూర్తి చేయాలని చెప్పారు.

అర్జీదార్ల వద్దకు పల్నాడు కలెక్టర్

గ్రీవెన్స్ ఫిర్యాదులపై అప్పాపురం, ఇర్లపాడులో క్షేత్రస్థాయి పరిశీలన

ప్రజాశక్తి - నాదెండ్ల

అర్జీదార్లతో మాట్లాడుతున్న పల్నాడు కలెక్టర్ అరుణ్‌బాబు

ప్రజా ఫిర్యాదుల పరిష్కారాలపై క్షేత్రస్థాయి పరిశీలనలో భాగంగా మండలంలోని అప్పాపురం, ఇర్లపాడు గ్రామాల్లో పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు శుక్రవారం పర్యటించారు. ఫిర్యాదిదారులను కలిసిన సమస్యల పరిష్కారంపై మాట్లాడారు. అప్పాపురం గ్రామ జనాభాను దృష్టిలో పెట్టుకుని నూతన గ్రామ సచివాలయం ఏర్పాటు చేయాలని కోరుతూ అందిన ఫిర్యాదుపై అర్జీదారుడు మస్తాన్‌వలితో మాట్లాడారు. ప్రస్తుత గ్రామ సచివాలయం 10 కిలోమీటర్ల దూరంలో ఉండటం, గ్రామ జనాభా 3000 పై చిలుకు ఉండటం వంటి అర్జీదారుడు పేర్కొన్న అంశాలను పరిశీలించి ప్రభుత్వానికి నివేదిక అందజేస్తామన్నారు. అనంతరం తన భూమి హద్దులు నిర్ణయించే విషయంపై అధికారులు కొలతలు నిర్వహించకుండా ఇబ్బంది పెడుగున్నారని ఫిర్యాదు చేసిన ఇర్లపాడు గ్రామానికి చెందిన రంగనాథుల బ్రహ్మయ్యతో కలెక్టర్ మాట్లాడారు. వెంటనే సర్వే నిర్వహించాలని డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వేను ఆదేశించారు. ప్రతి సోమవారం మధ్యాహ్నం అర్జీదారులతో ఫోన్‌లో మాట్లాడి వారికి సంతృప్తికరమైన పరిష్కారాలు అందించాలని అధికారులను ఆదేశించే కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఫిర్యాదు చేస్తే సరైన పరిష్కారం దక్కుతుందని, అవసరమైతే అధికార యంత్రాంగం మొత్తం కదిలివస్తుందని చెప్పారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల స్పెషల్ ఆఫీసర్లు సైతం ఫిర్యాదుల పరిష్కారాలపై క్షేత్ర స్థాయిలో పర్యటించి అర్జీదారులతో మాట్లాడారు. ఇదిలా ఉండగా ఇర్లపాడు గ్రామంలో మిరప పంటను ఎండబెట్టడం గమనించిన జిల్లా కలెక్టర్... మంచు, వర్షం కారణంగా మిరపలో తేమ శాతం పెరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

సెకీ ఒప్పందాన్ని రద్దు చేసుకోవాలి

విద్యుత్ భారాలపై గుంటూరు జిల్లాలో సిపిఎం ఆధ్వర్యంలో నిరసనలు

గుంటూరులో నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్న సిపియం నాయకులు

దుగ్గిరాలలో

కొల్లిపరలో

మంగళగిరిలో

ఫిరంగిపురంలో

రాయపూడిలో

తెనాలిలో

ప్రజాశక్తి-గుంటూరు

ప్రజలపై విద్యుత్ భారాలకు కారణం అవుతున్న సెకీ ఒప్పందాలను రద్దు చేసుకోవాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. వివిధ రకాల పేర్లతో ప్రజలపై మోపిన విద్యుత్ ఛార్జీలను ఉపసంహరించుకోవాలని సిపియం రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా శుక్రవారం స్థానిక గుజ్జనగుండ్ల విద్యుత్ ఏఈ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. పార్టీ నగర కార్యదర్శివర్గ సభ్యులు బి.సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో నగర కార్యదర్శి కె.నళినీకాంత్ మాట్లాడుతూ తాము అధికారంలోకి వస్తే ఒక్క రూపాయి విద్యుత్ చార్జీలు పెంచబోమని వాగ్ధానం చేసి విస్మరించారన్నారు. 9 నెలల పాలలోనే రూ.15వేల కోట్లకుగాపై విద్యుత్ ఛార్జీలు పెంచారని విమర్శించారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన తప్పులపై కేసులు పెడుతున్న ప్రభుత్వం విద్యుత్ ఒప్పందాల విషయంలో జరిగిన తప్పిదాలపై ఎందుకు మౌనంగా ఉంటుందని ప్రశ్నించారు. ప్రజలపై భారాలు మోపే విషయంలో వైసిపి, కూటమి నేతలు ఒకటేనని విమర్శించారు. గత ప్రభుత్వంలో సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(సెకీ) ద్వారా అదానీ కంపెనీతో చేసుకున్న సోలార్ విద్యుత్ కొనుగోలు ఒప్పందం సందర్భంగా ప్రభుత్వ పెద్దకు రూ.1,750 కోట్లు భారీ లంచం ఇచ్చినట్లు అమెరికా కోర్టులో కేసు నమోదు అయిందని, మరి కూటమి ప్రభుత్వం నిందితులపై ఎందుకు చర్యలు తీసుకోవట్లేదని ప్రశ్నించారు. అనేక దేశాలు అదానితో ఒప్పందాలను రద్దు చేసుకున్నాయని, ఎపి ప్రభుత్వం మాత్రం కుంటిసాకులు చెబుతుందన్నారు. ఈ ఒప్పందాల వల్ల ప్రజలపై రాబోయే కాలంలో రూ.1.10 లక్షల కోట్లు భారం పడుతుందన్నారు. ఆవాజ్ రాష్ట్రకార్యదర్శి యం.ఎ.చిష్టి, సిపియం జిల్లా కమిటి సభ్యులు బి. ముత్యాలరావు మాట్లాడుతూ దేశంలోనే అతి తక్కువ ధరకు నాణ్యమైన బొగ్గు అందుబాటులో ఉన్నా మోడీ మిత్రుడు అదానీ ఆస్ట్రేలియా బొగ్గును ఎక్కువ ధర చెల్లించి దిగుమతి చేసుకుంటున్నారని, వాటి భారాన్ని ప్రజలపై వేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో సిపియం జిల్లా కమిటి సభ్యులు బి.లక్ష్మణరావు, నాయకులు వై.రమణ, ఎ.కళ్యాణి, షేక్.ఖాశీంషహీద్, జి. వెంకట్రావు, మాగులూరి కిరణ్‌కుమార్, షేక్.ఖాశీంవలి, ఇ.వేమారెడ్డి, షేక్.బాషా, ఆంజనేయులు, సుభాని, ఇల్లూరి బాబురావు, యం.డి.సాధిక్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - దుగ్గిరాల

విద్యుత్ సర్దుబాటు చార్జీలు ట్రూ అప్ చార్జీల పేరుతో ప్రజలపై ప్రభుత్వం భారం మోపుతున్నదని అవి రద్దు చేయాలని సిపిఎం ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి జెట్టి బాలరాజు మాట్లాడుతూ స్మార్ట్ మీటర్లు బిగించడం నిలిపివేయాలని విద్యుత్ చార్జీలు తగ్గించాలని కోరారు. కార్యక్రమంలో వై స్టాలిన్ బ్రహ్మేశ్వర రావు ఎం నాగమల్లేశ్వరరావు బి అమ్మిరెడ్డి ఎం సుబ్బారావు ఎస్ ఆంజనేయులు ఏ శేషగిరి,వై శివాంజనేయులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - తుళ్లూరు

పెంచిన విద్యుత్ చార్జీలను ఉపసంహరించుకోవాలని కోరుతూ సిపిఎం రాజధాని కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం రాయపూడిలోని సి ఆర్ డి ఎ సర్కిల్ విద్యుత్ కార్యాలయం ఎదుట సిపిఎం నాయకులు నిరసన తెలపారు.విద్యుత్ అధికారులకు అర్జీ అందజేశారు. విద్యుత్తు ట్రూ ఆఫ్, సర్దుబాటు చార్జీలు రద్దు చేయాలని,స్మార్ట్ మీటర్లు ఉపసంహరించుకోవాలని, సే కి ఒప్పందం,టైం అప్ డే విధానం రద్దు చేయాలని సిపిఎం రాజధాని కమిటీ డిమాండ్ చేసింది.ఈ నిరసన కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం భాస్కరయ్య ,రాజధాని డివిజన్ కార్యదర్శి ఎం రవి మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత పెరుగుతున్న విద్యుత్ చార్జీల షాక్ లతో ప్రజలు విలవిల లాడుతున్నారని అన్నారు.తమ ప్రభుత్వం వస్తే విద్యుత్ ఛార్జీలు పెంచమని చెప్పిన కూటమి ప్రభుత్వం మాట తప్పి విద్యుత్ భారాలను మోయలేని విధంగా ప్రజలపై మోపి నడ్డి విరగ్గొడుతున్నారని అన్నారు. విద్యుత్ సంస్కరణల పేరుతో ప్రజలపై భారాలు వేయడం మానుకోవాలని అన్నారు. కార్యక్రమంలో సిపిఎం రాజధాని డివిజన్ నాయకులు ఎం భాగ్యరాజు, జె నవీన్ ప్రకాష్, టి బక్కిరెడ్డి, వల్లభాపురం వెంకటేశ్వరరావు, గైరబోయిన నాగేశ్వరరావు,షేక్ జానీ,పి వెంకటేష్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-తెనాలిరూరల్

సర్దుబాటు ఛార్జీలంటూ పెరిగిన అన్ని రకాల విద్యుత్ చార్జీలను వెంటనే రద్దు చేయాలని తెనాలి సిపిఎం నాయకులు కొల్లిపర బాబు ప్రసాద్ డిమాండ్ చేశారు. పెంచిన విద్యుత్ చార్జీలకు నిరసనగా శుక్రవారం తెనాలి విద్యుత్ శాఖ ప్రధాన కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. బాబు ప్రసాద్ మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో విద్యుత్ చార్జీలపై ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడం శోచనీయమన్నారు. పెంచిన అదనపు విద్యుత్ భారాన్ని వినియోగదారులు భరించలేకపోతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. కేంద్ర రాష్ట్ర, ప్రభుత్వాలు స్పందించి ట్రూ అప్ చార్జీలను, సబ్ చార్జీలను రద్దు చేయాలని కోరారు. అనంతరం విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వివి చిరంజీవికి కలిసి వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమంలో కార్యక్రమంలో సిపిఎం నాయకులు ములకా శివసాంబిరెడ్డి షేక్ హుస్సేన్ వలి జి వెంకటసుబ్బయ్య, కె రవికుమార్, కె శ్రీనివాసరావు, మురళీకృష్ణ రెడ్డి, పవన్, తేజ రెడ్డి, కుర్ర వెంకటరమణ, వై ప్రసాద్, సిహెచ్ అంజయ్య, వి లక్ష్మీనారాయణ, శెట్టి ఏసేబు తదితరులు పాల్గొన్నారు.

పెదనందిపాడులో

ప్రజాశక్తి-పెదనందిపాడు : స్మార్ట్ మీటర్లు బిగించడం మానుకోవాలని, కస్టమర్ చార్జీలు, ఇంధన సర్దుబాటు, అదనపు చార్జీలు పేరుతో పెంచిన విద్యుత్ చార్జీలు వెంటనే తగ్గించాలని లేనిచో ఆందోళన చేపట్టవలసి ఉంటుందని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాశం రామారావు, మండల కార్యదర్శి డి రమేష్‌బాబు తెలిపారు. విద్యుత్ చార్జీలు పెంపునకు నిరసనగా రాష్ట్ర వ్యాపిత పిలుపులో భాగంగా పెదనందిపాడు విద్యుత్ కార్యాలయం వద్ద నిరసన తెలియజేసి అనంతరం ఎ.ఇ.కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతు ఎన్నికలకు ముందు విద్యుత్ చార్జీలు పెంచమని వాగ్ధానం చేసి రాష్ట్ర ప్రభుత్వం మాట తప్పిందన్నారు. నిత్యావసర సరుకులు , పెట్రోల్ ,డీజిల్, వంటగ్యాస్ ధరలు పెరిగి ప్రజలు ఇబ్బందులు పడుతుంటే విద్యుత్ చార్జీల భారం మోపడం సరికాదన్నారు. స్మార్ట్ మీటర్లు బిగిస్తే ప్రతిఘటిస్తామని స్మార్ట్ మీటర్లు బిగించడం విరమించుకోక పోతే ఉధ్యమాన్ని ఉధృతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ముద్దన వెంకటేశ్వర్లు, జంపని రామారావు, దేవిరెడ్డి జయశంకరరావు, షేక్ షమ్మి పాల్గొన్నారు.

ప్రజాశక్తి-మంగళగిరి : స్మార్ట్ మీటర్లను పెడితే పగలగొడతానని ఎన్నికలకు ముందు మంగళగిరి ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ చెప్పారని, గెలిచిన తర్వాత మంగళగిరిలో స్మార్ట్ మీటర్లు బిగిస్తుంటే చూస్తూ ఉంటారేంటని మంత్రి నారా లోకేష్ ను సిపిఎం పట్టణ కార్యదర్శి వివి జవహర్లాల్, సిపిఎం సీనియర్ నాయకులు జెవి రాఘవులు ప్రశ్నించారు. సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ట్రూ ఆప్, సర్దుబాటు, ఇతర శుంకాలు రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ మంగళగిరి విద్యుత్ ఏ డి ఈ కార్యాలయం వద్ద ధర్నా జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిడిపి అధికారంలోకి వస్తే విద్యుత్ ఛార్జీలు తగ్గిస్తామని చెప్పిన మాటలకు పొంతన లేకుండా టిడిపి నాయకులు మాట్లాడుతున్నారని విమర్శించారు. విద్యుత్ కాలిన బిల్లు కన్నా ఇతర చార్జీలే ఎక్కువగా ఉంటున్నాయని విమర్శించారు. వైసీపీ పాలనలో రూ.35 వేల కోట్ల విద్యుచార్జీలు పెంచితే, కూటమి ప్రభుత్వ తొమ్మిది నెలల కాలంలో పదిహేను వేల కోట్ల రూపాయలు విద్యుత్ ఛార్జీలు పెంచారని విమర్శించారు. విద్యుత్ చార్జీలను 9సార్లు వైసిపి ప్రభుత్వం పెంచినందువలన బాదుడే బాదుడు అనే నినాదంతో టిడిపి ప్రజల్లో ప్రచారం చేసి, టిడిపిని గెలిపిస్తే తగ్గిస్తామని ప్రజలకు హామీ ఇచ్చారని అన్నారు. కానీ ప్రజలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి ప్రస్తుతం వేల కోట్ల రూపాయలు విద్యుత్ ఛార్జీలు పెంచారని విమర్శించారు. వెంటనే స్మార్ట్ మీటర్లు బిగించే విధానాన్ని ఉపసంహరించుకోవాలని లేకుంటే ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. అనంతరం విద్యుత్ అధికారికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు పి బాలకృష్ణ, సిపిఎం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బాలాజీ, వై కమలాకర్, నాయకులు ఎం చలపతిరావు, ఎం నాగేశ్వరావు, ఎం చంద్రారావు, ప్రజాసంఘాల నాయకులు ఎం రాంబాబు, బి స్వామినాథ్, ఎస్ జగన్నాథం, ఎస్ కోటేశ్వరరావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - కొల్లిపర : విద్యుత్ బిల్లుల భారం తగ్గిస్తామని హామీ ఇచ్చిన కూటమి ప్రభుత్వం బిల్లులు భారం మోపటం దుర్మార్గం అని సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు మూలకా శివ సాంబిరెడ్డి తెలిపారు శుక్రవారం కొల్లిపర అంబేద్కర్ విగ్రహం వద్ద సిపిఎం సిఐటియు సంఘాలు కరెంటు బిల్లులు పెంపును నిరసిస్తూ కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి కోట చంద్రశేఖర రావు బత్తుల సుబ్బారావు ఎం రమేష్ ఏ పూర్ణచంద్రరావు పి ఏసు పాదం కె పిచ్చయ్య ఎం మరియమ్మ జి దేనమ్మ ఎస్ వెంకటేశ్వర్లు కే సీతమ్మ పాల్గొన్నారు

ప్రజాశక్తి - ఫిరంగిపురం : అల్లవారి పాలెం విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద సెకి ఒప్పందం రద్దు చేయాలని, స్మార్ట్ మీటర్లను సంహరించుకోవాలని, ట్రూ ఆప్ , సర్దుబాటు చార్జీలు రద్దు చేయాలని, కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం గుంటూరు జిల్లా కార్యవర్గ సభ్యులు ఈమని అప్పారావు, నాయకులు షేక్ మస్తాన్‌వలి, కె కోటేశ్వరరావు, గుంటుపల్లి వెంకటేశ్వరరావు, కొరటాల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఫిరంగిపురం తహశీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం ఇస్తున్న నాయకులు

సమస్యలను పరిష్కరించాలని సిపిఎం ధర్నా

ప్రజాశక్తి - ఫిరంగిపురం

మండలంలోని గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న రోడ్లు, డ్రైనేజీ, మంచినీటి సమస్య మరియు ఇళ్ల స్థలాలు, ఇళ్ల పట్టాలు, దళితుల స్మశాన స్థలాల సమస్య లను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం ఫిరంగిపురం ఎమ్మార్వో కార్యాలయం వద్ద సిపిఎం ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఈమని అప్పారావు మాట్లాడుతూ సిపిఎం ఆధ్వర్యంలో ఫిరంగిపురం మండలంలో ప్రజా చైతన్య యాత్ర నిర్వహించామని, ఈ సందర్భంగా ప్రజలు అనేక సమస్యలను యాత్ర బృందం దృష్టికి తీసుకువచ్చారన్నారు. అనేక సంవత్సరాలుగా సమస్యలు పెరుకుపోయి ఉన్నాయని, సమస్యలు పరిష్కారం కోసం అనేకసార్లు అధికారులకు, పాలక పార్టీ నాయకుల కు మొరపెట్టుకున్నప్పటికీ సమస్యలు పరిష్కారం కాలేదని తెలిపారు. ప్రధానంగా నరసరావుపేట రోడ్డు నుండి పొనుగుపాడు వెళ్లే రోడ్డు గుంతల తోటి దారుణంగా ఉందని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే రోడ్డు వేస్తామని చెప్పి పట్టించులేదని తెలిపారు. అనేక గ్రామాల్లో దళితులకు స్మశానాలు లేక రోడ్లు పక్కన పూడ్చి పెట్టవలసిన దౌర్భాగ్యమైన పరిస్థితి ఏర్పడిందని, ఆవేదన వ్యక్తం చేశారు. ధర్నా అనంతరం ఫిరంగిపురం ఎమ్మార్వో గారి అయినటువంటి జె. ప్రసాద్ రావు గారికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం ఫిరంగిపురం మండల కార్యదర్శి షేక్ మస్తాన్ వలి నాయకులు కే. కోటేశ్వరరావు, కే, శ్రీనివాసరావు ,వై .నాగేశ్వరరావు, రామారావు, జి .వెంకటేశ్వరరావు పాల్గొన్నారు .

అపార్ట్మెంట్ వాసుల సమస్యలను పరిష్కరించాలి

ప్రజాశక్తి- తాడేపల్లి : దీర్ఘకాలికంగా అపరిష్కృతంగా ఉన్న తాడేపల్లి అపార్ట్మెంట్ వాసుల సమస్యలు పరిష్కరించాలని పలువురు వక్తలు పేర్కొన్నారు. ముఖ్యంగా తమను పట్టిపీడిస్తున్న డ్రైనేజీ వ్యవస్థ, మంచినీటి సరఫరా, దోమలు బెడద నివారించుటకు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. అపార్ట్మెంటులో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం అపార్ట్మెంట్ వాసులు పెద్ద ఎత్తున తాడేపల్లి మున్సిపల్ కార్యాలయం వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా పట్టణ పౌరసంక్షేమ సంఘం కన్వీనర్ జొన్నవిత్తుల శేషయ్య అధ్యక్షతన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా హైకోర్టు అడ్వకేట్ ఎడవల్లి రమేష్, ఈ అపార్ట్మెంట్ నుండి వచ్చిన బాధితులు మాట్లాడుతూ డ్రైనేజీ వ్యవస్థ సరిలేఖ, మురుగుపారుదలు లేక తాము నివాసం ఉంటున్న ప్లాట్ లో ఉండలేకపోతున్నామని ఆందోళన వ్యక్తం చేశారు. ఎంటిఎంసి అధికారులు మురుగుపారుదలకు సరైన డిజైన్ రూపొందించి, అనేక ప్రాంతాల్లో ఎస్టీపీలు ఏర్పాటు చేసి, మురుగునీటిని బకింగ్ బకింగ్ హెూమ్ కెనాల్ కి పంపించాలని కోరారు. అవసరమైన చోట ట్రీట్మెంట్ ప్లాంట్లను ఏర్పాటు చేయాలని వివరించారు. సమైక్యంగా కలిసి సంఘం ద్వారా సమస్యలు పరిష్కరించుకోవాలని తీర్మానించారు. కార్యక్రమంలో సిహెచ్ శివరామిరెడ్డి, కే లక్ష్మయ్య, సత్యనారాయణ, పిన్నమనేని మురళీకృష్ణ, స్బెండెడ్ అపార్ట్మెంట్ నుండి మోహన్ రావు, అపూర్వ నుండి సత్యనారాయణ, అమరావతి ఐకాన్- ఎం వినోద్ కుమార్, రాయల్ ఆర్కేడ్ - విజయ్, రిశాంక్ అపార్ట్మెంట్ - పి విజయ్ కుమార్, వై నేతాజీ, బూరుగ వెంకటేశ్వర్లు, పల్లె కృష్ణ, జొన్న శివశంకర్ రావు, సుబ్బారావు, ఎస్ బెనర్జీ, బిఎస్సి శివారెడ్డి, విజయ్ రాజ్, రాజేంద్ర బాబు తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా అపార్ట్మెంట్ వాసులతో ఎం టి ఎం సి కమిషనర్ ఆలిం భాష సమావేశం అయ్యారు. ఇబ్బందులను, తమకు కల్పించాల్సిన మౌలిక సౌకర్యాలు ఆయనకు వివరించారు. కమిషనర్ తమ పరిధిలో ఉన్నవి కొన్ని వెంటనే పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు.

బహుమతులిస్తున్న టిడిపి నాయకులు గంగుల పెద్దిరెడ్డి

సహకార సూత్రాలపై వ్యాస రచన పోటీలు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఐక్యరాజ్య సమితి 2025వ సంవత్సరాన్ని అంతర్జాతీయ సహకార సంవత్సరంగా ప్రకటించిన నేపథ్యంలో ది లింగంగుంట్ల సహకార పరపతి సంఘం లిమిటెడ్ ఆధ్వర్యంలో శంకరభారతిపురం ఉన్నత పాఠశాలలో 'సహకార రంగ సూత్రాల'పై వ్యాసరచన పోటీలను సబ్ డివిజనల్ కో-ఆపరేటివ్ అధికారి స్వర్ణ చినరామిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. విజేతలకు అసిస్టెంట్ రిజిస్ట్రార్ కె.అంజమ్మ బహుమతులు ప్రదానం చేశారు. లింగంగుంట్ల టిడిపి నాయకులు జి.పెద్దిరెడ్డి, చినరామిరెడి, సీఈఓ రామాంజనేయులు మాట్లాడుతూ సహకార సంఘం చరిత్ర, ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు.

మాట్లాడుతున్న ఎడిఎ హనుమంతరావు

పొలాల్లో నవధాన్య విత్తనాలు చల్లండి

ప్రజాశక్తి - అచ్చంపేట

రాబోయే ఖరీఫ్ పంటకు ముందు రైతులంతా తమ పొలాల్లో పీఎండీస్ (నవధాన్య విత్తనాలు) చల్లాలని క్రోసూరు ఎడిఎ హనుమంతరావు సూచించారు. ఈ మేరకు అచ్చంపేటలోని వ్యవసాయ క్షేత్రంలో వ్యవసాయ సిబ్బందితో శుక్రవారం సమావేశం నిర్వహించగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ విధానాలు ఆచరించడం ద్వారా చీడపీడలను నివారించొచ్చని చెప్పారు. నవ ధాన్యాల సాగు ఉపయోగాలను రాష్ట్ర సిబ్బంది ఉషారాణి వివరించారు. యానిమేటర్ తన పరిధిలోని స్వయం సహాయక సంఘాల్లోని రైతులను ప్రకృతి సాగువైపు మళ్లించాలని చెప్పారు. ప్రతి ఒక్కరూ కిచెన్ గార్డెన్ పెంచాలన్నారు. జిల్లా శిక్షకులు సైదయ్య, ఏవో వెంకటేశ్వర్లు, డివిజన్ మాస్టర్ ట్రైనర్ జయలక్ష్మి, శ్రావణి, సావిత్రి పాల్గొన్నారు.

అనంతవరంలో ఆరోగ్య సిబ్బంది ఇంటింటి సర్వే

ప్రజాశక్తి - క్రోసూరు

వ్యాధులను గుర్తించేందుకు ఆరోగ్య సిబ్బంది చేపట్టిన ఇంటింటి సర్వేను మండలంలోని అనంతవరంలో ఆరోగ్య విస్తరణ అధికారి శిఖా శాంసన్ శుక్రవారం పరిశీలించారు. 18 ఏళ్లు నిండిన అందరికీ పరీక్షలు చేస్తున్నట్లు చెప్పారు.

శ్రీరామప్ప దేవాలయంలో మాసశివరాత్రి

ప్రజాశక్తి - మాచర్ల

మాసశివరాత్రి సందర్భంగా స్థానిక శ్రీ రామప్పదేవాలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలను చేశారు. కె.యల్లమంద, టి.సత్యనారాయణ, టి.అంకేశ్వరరావు, ఎస్.వెంకటరత్నం, వి.మంగమ్మ పాల్గొన్నారు.

ఆస్తి పన్ను పెంపుదలను నిలిపివేయాలని సిపిఎం ధర్నా

ప్రజాశక్తి-సత్తెనపల్లి

ఆస్తిపన్ను పెంపుదలను ఏప్రిల్ ఒకటో తేదీ నుండి నిలిపివేయాలని, జీవో 198ను, సవరణ చట్టం 44/2020ను రద్దు చేయాలని, ఆస్తిపన్ను బకాయిలపై వడ్డీ నూరుశాతం రద్దు చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ మాజీ సభ్యులు గద్దె చలమయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం మున్సిపల్ కార్యాలయం వద్ద సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా చేశారు. ధర్నాకు సిపిఎం మండల కార్యదర్శి పి.మహేష్ అధ్యక్షత వహించగా చలమయ్య మాట్లాడుతూ ప్రతి సంవత్సరం 15 శాతం ఇంటి పన్ను పెంచుకుంటూ పోతే నాలుగైదేళ్లలో పన్ను

మున్సిపల్ కమిషనర్ దేవానంద్‌కు వినతిపత్రం ఇస్తున్న సిపిఎం నాయకులు

రెట్టింపు అవుతుందని, ఇప్పటికే పన్నులు చెల్లించలేక ఇళ్ల యజమానులు విలవిల్లాడుతున్నారని చెప్పారు. ఉపాధి అవకాశాలు తగ్గిపోయి, ధరలు పెరిగి, విద్యుత్ ఛార్జీలు పెంపుదలతో ప్రజలు విసిగి వేసారి ఉన్నారని, అద్దెలకు ఉండేవారు సైతం అద్దెలు చెల్లించలేని దుస్థితి ఏర్పడిందని అన్నారు. షాపు యజమానులు పెరిగిన ఆస్తి పన్నుల భారం ప్రజలపైనే మోపుతారని, ఆ భారం కూడా ప్రజలే మోయాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ ఎన్.ఆనంద్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ధర్నాలో సిపిఎం పట్టణ కార్యదర్శి డి.విమల, నాయకులు జి.మల్లేశ్వరి, జె.రాజ్‌కుమార్, షేక్ మస్తాన్ వలి, కె.జగన్‌మోహన్‌రావు, పి.రామారావు, షేక్ సాయిబా, పి.ప్రభాకర్ పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు స్థలాలు కావాలి.. చూడండి.. : ఎమ్మెల్యే

మున్సిపల్, రెవెన్యూ అధికారులతో సమీక్ష - మ్యాపుల పరిశీలన

ప్రజాశక్తి - మాచర్ల రూరల్

మాచర్ల పట్టణ సమగ్రాభివృద్ధిపై తహశీల్దార్ కిరణ్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ డి.వేణుబాబుతో ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి శుక్రవారం వెల్దుర్తిలోని తన క్యాంప్ కార్యాలయంలో చర్చించారు. పట్టణ అభివృద్ధి వికేంద్రీకరణ నలుదిక్కుల జరిగేలా సూచనలిచ్చారు. ఇటీవల అసెంబ్లీ సమావేశాల సందర్భంలో ఆరోగ్యశాఖ మంత్రికి మాచర్ల పట్టణంలోని 50 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని 100 పడకలకు అప్‌గ్రేడ్ చేయాలని విన్నవించామని, అందుకు 5 ఎకరాల ప్రభుత్వ భూమి అవసరమని చెప్పారు. వాకింగ్ ట్రాక్, క్రీడల కోసం 10 ఎకరాల భూమి అవసరమని, గ్రీన్ గార్డెన్ కోసం 2 ఎకరాల భూమి అవసరమని అధికారులకు వివరించారు. మాచర్ల పట్టణంలో అన్ని ప్రభుత్వ కార్యాలయాలు ఒకే ప్రాంగణంలో ఏర్పాటు చేసేందుకు భూమిని కేటయించాల్సి ఉందన్నారు. ఇందుకు అవసరమైన ప్రభుత్వ భూమి ఎక్కడ ఉందని మ్యాప్‌ల ద్వారా స్థల పరిశీలన చేశారు. సమీక్షలో రెవెన్యూ, మున్సిపల్, పిడబ్ల్యూడి శాఖ అధికారులు పాల్గొన్నారు.

మూడు నెలల్లో 300 నీటి కుంటలు పూర్తి చేయాలి

ప్రజాశక్తి - అచ్చంపేట

రానున్న మూడు నెలల్లో మండలంలోని 22 గ్రామ పంచాయతీల్లో ఉపాధి హామీ పొలాల్లో 300 పంట కుంటలను పూర్తి చేయాలని సిబ్బందిని ఎంపిడిఒ కె.శ్రీనివాసరావు ఆదేశించారు. ఈ మేరకు శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఎంపిడిఒ మాట్లాడుతూ 3 నెలల్లో సుమారుగా రెండు లక్షల పది దినాలు పూర్తి చేయాలని, ప్రతి ఒక్క ఉపాధి కూలీకి రూ.290 నుండి రూ.300 వరకు దినసరి వేతనం వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని చెప్పారు. కాల్వలు, చెరువులను పునరుద్ధరించి భూగర్భ జలాలు పెరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో ఏపీఓ, సిహెచ్.

ఉపాధి హామీ సిబ్బందితో మాట్లాడుతున్న ఎంపిడిఒ

వెంకటేశ్వర్లు, జూనియర్ ఇంజినీర్ బి.రమణమూర్తి, టెక్నికల్ అసిస్టెంట్లు సిహెచ్.రాజవర్ధన్, ఎన్.శేషారావు. కంప్యూటర్ ఆపరేటర్, ఎస్.జయరాజు పాల్గొన్నారు.

మార్కెట్ యార్డు ఛైర్మన్‌గా శోభారాణి

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

సత్తెనపల్లి మార్కెట్ యార్డు ఛైర్మన్‌గా కోమటినేని శోభారాణిని టిడిపి అదిష్టానం ప్రకటించింది. ఈ సందర్భంగా కోమటినేని శ్రీనివాసరావు శోభారాణి దంపతులు ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణను శుక్రవారం కలిసి సత్కరించారు.

మాచర్లలో ఇఫ్తార్ విందు

ప్రజాశక్తి - మాచర్ల

తహాఫజ్ ఈ షరియల్ జమాయత్ ముస్లిం బ్రదర్స్ ఆధ్వర్యంలో పట్టణంలోని మెడికల్ హాల్‌లో శుక్రవారం నందు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిగా ముక్తి అబ్దుల్ రజాక్ సాబ్ హాజరయ్యారు. మున్సిపల్ కమిషనర్ వేణుబాబు, న్యూటన్స్ విద్యాసంస్థల అధినేత జున్నా శ్రీనివాసరెడ్డి, డాక్టర్ దశరథ్, కాళంగి నాగేశ్వరరావు, అబ్దుల్ కలాం సేవా సమితి అధ్యక్షులు షేక్ పాషా వలి, షేక్ మస్తాన్‌వలి, సుభాని షారు, ఫారుక్ భాయ్, ఖాన్ భాయ్, అనిఫ్ మేస్త్రి, న్యాయవాదులు షేక్ గౌస్ బాషా, డిప్యూటీ డిఇఓ గాదె రామకష్ణ, పఠాన్ జాన్ ఖాన్ పాల్గొన్నారు.

రుణార్హత మేళాలకు విశేష స్పందన

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

రొంపిచర్ల మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం జరిగిన రుణ అర్హత మేళాకు విశేష స్పందన లభించింది. బిసి, ఓసి కార్పోరేషన్ల ద్వారా రాయితీ రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న వారిని రొంపిచర్ల ఎస్‌బిఐ, యుబిఐ, సిజిజిబి, సంతగుడిపాడు జిడిసిసి బ్యాంకుల మేనేజర్లు, ఫీల్డ్ ఆఫీసర్లు పాల్గొని ఇంటర్వ్యూ చేశారు. ఈ కార్యక్రమాన్ని ఎంపిడిఒ కె.మ్యాథ్యూబాబు పర్యవేక్షించారు. మేళాలో మండలంలో అన్ని గ్రామాల నుండి మొత్తం 122 మంది హాజరయ్యారు. వీరిలో బిసి కార్పోరేషన్ ద్వారా 81 మంది, ఓసీ కార్పొరేషన్ ద్వారా 41 మంది దరఖాస్తు చేసుకున్నట్లు ఎంపిడిఒ తెలిపారు.

ప్రజాశక్తి - మాచర్ల రూరల్

స్వయం ఉపాధి కల్పనలో భాగంగా బి.సి, ఈబిసీ, కాపు, జనరిక్ ఫార్మసీ లబ్దిదారులకు మాచర్ల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో రుణార్హత మేళా నిర్వహించారు. మొత్తం 63 యూనిట్లుకు గాను 506 మంది దరఖాస్తుదారులు ఆన్‌లైన్ చేసుకోగా 341 మంది మాత్రమే క్రెడిట్ క్యాంపుకు హాజరయ్యారు. వీరి ధరఖాస్తులను వివిధ బ్యాంకుల బ్రాంచి మేనేజర్లు, సెలక్షన్ కమిటీ సభ్యులు పరిశీలించి, లబ్ధిదారులను ఎంపిక చేశారు. ఎంపిడిఒ ఫణికుమార్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ఎస్‌బిఐ మాచర్ల, యూనియన్ బ్యాంక్ అఫ్ ఇండియా మాచర్ల, సి.జి.జి.బి మాచర్ల, సి.జి.జి.బి కంభంపాడు, సి.జి.జి.బి కొప్పునూరు మేనేజరులు, ఈవోపిఆర్డి కోటేశ్వరరావు, అడ్మినిస్ట్రేటివ్ అధికారి శర్మ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

సత్తెనపల్లిలోని ఎంపిడిఒ కార్యాలయంలో రుణార్హత మేళా నిర్వహించారు. రుణాల కోసం 275 మంది దరఖాస్తు చేసుకోగా వీరిలో 212 మంది ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. వీరి ధ్రువపత్రాలను వివిధ బ్యాంకుల మేనేజర్లు పరిశీలించారు. ఎంపిడిఒ బండి శ్రీనివాసరెడ్డి, ఈఓపిఆర్ డి.శ్రీనివాస్‌రెడ్డి పర్యవేక్షించారు.

ఉగాది పురస్కారానికి శ్రీనివాసరావు ఎంపిక

ప్రజాశక్తి - తెనాలి

ఉగాది సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం అందించే అత్యంత ప్రతిష్టాత్మకమైన హంస పురస్కారానికి ప్రముఖ సాహితీవేత్త, కళాకారుడు మన్నే శ్రీనివాసరావు ఎంపికయ్యారు. ఈనెల 30న విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ఆయన ఈ పురస్కా రాన్ని అందుకోనున్నారు. రూ.50వేలు నగదు పురస్కారం, హంస ప్రతిమను బహూకరించ నున్నట్లు శ్రీనివాసరావు వెల్లడించారు. అగ్రికల్చరల్ ఇంజనీరింగ్, ఎంబీఏ పట్టభద్రుడైన ఆయన తెలుగు సాహిత్యం, రంగస్థల కళల్లో 44 సంవత్సరాలు, చరిత్ర పరిశోధన రంగంలో 26 ఏళ్ళు గా శ్రమిస్తున్నారు. శ్రీనివాసరావును పలువురు అభినందించారు.

గుంటూరు ఛానల్‌కు నిధులు కేటాయించి పనులు ప్రారంభించాలి

ప్రజాశక్తి - పెదనందిపాడు

మాట్లాడుతున్న పాశం రామారావు

గుంటూరు ఛానల్ ను పర్చూరు వరకు పొడిగించేందుకు నిధులు కేటాయించి వెంటనే పనులు ప్రారంభించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాశం రామారావు ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం పెదనందిపాడు తేళ్ళ నారాయణ విజ్ఞాన కేంద్రంలో జరిగిన సిపిఎం మండల కమిటీ సమావేశం నాయకులు జంపని రామారావు అధ్యక్షతన నిర్వహించారు. రామారావు తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ ఎన్నికల ముందు అధికార కూటమి చేసిన వాగ్ధానానికి అనుగుణంగా గుంటూరు ఛానల్ పొడిగింపు, నల్లమడ వాగు ఆధునీకరణకు నిధులు కేటాయించి పనులు ప్రారంభించాలన్నారు. ప్రత్తిపాడు, పెదనందిపాడు, కాకుమాను, పర్చూరు మండలాలలో 50 గ్రామాలకు త్రాగునీరు, తాగునీరు ఈ ప్రాజెక్టు ద్వారా అందడమే కాకుండా 50 వేల ఎకరాలకు సాగునీరు అందుతుందని, ఇంత ప్రాధాన్యత గల గుంటూరు ఛానల్‌కు నిధులు కేటాయించి పనులు ప్రారంభించాలని లేనిచో ఆందోళన కు దిగుతామని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకం క్రింద నిధులు విడుదల చేయాలని, రైతు భరోసా కేంద్రాల ద్వారా ఎరువులు,పురుగు మందులు,విత్తనాలు రైతులకు అందుబాటులో ఉంచాలని, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని తదితర అంశాలను సమావేశం తీర్మానించిందని తెలిపారు. సమావేశంలో మండల కార్యదర్శి డి రమేష్‌బాబు, ముద్దన వెంకటేశ్వర్లు, దేవిరెడ్డి జయశంకర రావు,షేక్ షమ్మి, మర్రి లక్ష్మి, ఫణిదపు భువనేశ్వరి పాల్గొన్నారు.

మంగళగిరిలో కుక్కల బెడద

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి పట్టణంలో కుక్కల బెడద ఎక్కువగా ఉందని వీటిని వెంటనే కార్పొరేషన్ అధికారులు నియంత్రించాలని సిపిఎం పట్టణ కార్యదర్శి వివి జవహర్లాల్ శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. ఇప్పటికే పట్టణంలో అనేక ప్రాంతాల్లో వృద్ధులను, పిల్లలను కుక్కలు గుంపులు గుంపులుగా వచ్చి కరుస్తున్నాయని పేర్కొన్నారు. ఇటీవల ఒక ప్రైవేటు డాక్టర్ పై కూడా కుక్కల దాడి చేసి తీవ్రంగా గాయపరిచాయని తెలిపారు. అందువలన కార్పొరేషన్ అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.

దరఖాస్తు గడువు 31 వరకు పొడిగింపు

ప్రజాశక్తి - మంగళగిరి

2021 సంవత్సరం ఆగస్టు 26వ తేదీ నుండి నుండి 2022 సంవత్సరం మార్చి 31వ తేదీ సంవత్సర కాలంలో ఈ శ్రమ గుర్తింపు కార్డు కలిగిన అసంఘటిత రంగ కార్మికులు ఎవరైనా ప్రమాదవశాత్తు మరణించినా, పూర్తి వైకల్యానికి గురైనా పరిహారం కోసం దరఖాస్తు చేసుకునేందుకు గడువు ఈనెల 31వ తేదీ వరకు పొడిగించినట్లు సహాయ కార్మిక శాఖ కమిషనర్ డివి శివప్రసాద్ శుక్రవారం తెలియజేశారు. ప్రమాద మరణానికి రూ. 2 లక్షలు, పూర్తి వైకల్యానికి రూ.1 లక్ష మంజూరు చేస్తారని తెలిపారు.దరఖాస్తు చేసుకోని పొన్నూరు, చుండూరు, తెనలి, వట్టిచెరుకూరు,చేబ్రోలు, మంగళగిరి, కొల్లిపర, దుగ్గిరాల, తాడేపల్లి, మంగళగిరి, తాడికొండ మండలాలకు చెందిన వారు నమోదు చేసుకోవాలన్నారు. ఇతర వివరాలకు కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శిగా ముదిగొండ

ప్రజాశక్తి - తాడేపల్లి

వైసిపి ఎస్సీ సెల్ రాష్ట్రప్రధాన కార్యదర్శిగా తాడేపల్లి చెందిన ముదిగొండ ప్రకాష్ ని ఎంపికయ్యారు. ఆ మేరకు రాష్ట్ర అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి అందించిన నియామక ఉత్తర్వులను విలేకరులకు అందించారు. ముదిగొండ నియామకం పట్ల తాడేపల్లి చెందిన పలువురు తమ అభినందనలు తెలిపారు.

వడ్డేశ్వరంలో టిడిపి ఇఫ్తార్ విందు

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

టిడిపి సీనియర్ నాయకులు కాట్రగడ్డ మధుసూదన రావు ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం ఎంటిఎంసి పరిధిలోని వడ్డేశ్వరం గ్రామం మసీదు వద్ద టిడిపి నాయకులు ముస్లిం సోదర సోదరీమణులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కాట్రగడ్డ మధుసూదన రావు మాట్లాడుతూ త్వరలోనే ఈద్గాను ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం మసీద్ ఇమామ్ లకు మంత్రి లోకేష్ కానుకగా ఇచ్చిన నూతన వస్త్రాలను టిడిపి నాయకులు అందజేశారు. కార్యక్రమంలో టిడిపి మంగళగిరి నియోజ కవర్గ అబ్జర్వర్ ముమ్మిడి సత్యనారాయణ, టిడిపి వడ్డేశ్వరం గ్రామ అధ్యక్షులు ఈపూరి బాబు, టిడిపి గ్రామ కార్యదర్శి మద్దినేని సుబ్రమణ్యం, షేక్ నాగూర్ వలి, షేక్ మస్తాన్ బి, షేక్ జానీ, కత్తిక శ్రీరాములు, కొడవటి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలో స్వచ్ఛ తాడేపల్లి

ప్రజాశక్తి - తాడేపల్లి

తాడేపల్లి పట్టణంలోని నులకపేట ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం స్వచ్ఛ తాడేపల్లి నిర్వహించారు. ఈ సందర్భంగా ఎక్కడున్న చెత్తను తొలగించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకటరావు మాట్లాడుతూ పరిసరాలు శుభ్రంగా ఉంటే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని చెప్పారు. పాఠశాలలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీకి చెందిన పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

నీటి నిల్వలే దోమల వృద్ధికి కారణం

ప్రజాశక్తి - తెనాలి

జనావాసాల మధ్య నీటి నిల్వలే దోమల వృద్ధికి కారణమని జిల్లా అసిస్టెంట్ మలేరియా అధికారి ప్రభాకర్ రెడ్డి అన్నారు. ఫ్రైడే డ్రైడే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం స్థానిక చంద్రబాబునాయుడు కాలనీలో దోమల నిర్మూలనకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఇంటింటికి తిరిగి కరపత్రాలను పంచారు. నీటి నిల్వలు ఇంటి పరిసరాలలో లేకుండా చూసుకోవాలని చెప్పారు. దోమల ద్వారా మలేరియా, చికెన్ గునియా, మెదడువాపు, డెంగీ వ్యాధులు వ్యాప్తి చెందుతాయని వివరించారు. వాటిని నియంత్రణకు ప్రజలంతా సహకరించాల్సిందిగా కోరారు. కార్యక్రమంలో మలేరియా విభాగం సిబ్బంది ఎస్ ఉమా కాంత్, ఎం బాలచంద్రమౌళి, డి శ్రీనివాసరావు, సయ్యద్ కరిముల్లా, షేక్ నవీద్, సంకా శరత్ బాబు, కె.రాజ్యం, సిహెచ్ సునీత, కె.నాగలక్ష్మి, ఏ యశోద పాల్గొన్నారు.

77 మందికి రుణాలు మంజూరు

ప్రజాశక్తి - తాడికొండ

వివిధ కార్పొరేషన్ల ద్వారా రుణాలకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో క్రెడిట్ క్యాంపు నిర్వహించారు. ఈ క్రెడిట్ క్యాంప్ లో ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న వారికి మండల పరిధిలోని వివిధ బ్యాంకులకు చెందిన ప్రతినిధులు ఇంటర్వ్యూ నిర్వహించారు. ఆన్లైన్లో 258 మంది దరఖాస్తు చేసుకోగా, 184 మంది క్యాంపుకు హాజరయారు. వీరిలో 77 మందికి రుణాలు మంజూరు చేసారు. కార్యక్రమంలో ఎంపీడీఓ కే సమతా వాణి, వివిధ బ్యాంకుల ప్రతినిధులు పాల్గొన్నారు.

అరవిందలో అలరించిన సంగీత కార్యక్రమం

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్ : ఎం.టి.ఎం.సి పరిధిలోని కుంచనపల్లి అరవింద స్కూల్లో శుక్రవారం ఉదయం స్పిక్ మ్యాకే వారి వీణాకచేరి కార్యక్రమం జరిగింది. ముందుగా పాఠశాల ఉపాధ్యా యులు సురేంద్ర ప్రార్థన గీతాలు ఆలాపించారు. 9వ తరగతి చిరంజీవిలు ఈ కార్యక్రమాన్ని పరిచయం చేస్తూ సరస్వతి రాజగోపాలం గురించి, సహవాద్య కారుల గురించి సంక్షిప్తంగా వివరించారు. సరస్వతి రాజగోపాలం వీణవాదం, సహ వాద్యకారులు జై భారత్ మృదంగం, హనుమంతరావు ఘటంతో చక్కటి శాస్త్రీయ సంగీతాన్ని ప్రదర్శించి, విద్యార్థిని విద్యార్థుల మనసులను గెలుచు కున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ ఇంద్రాణి మాట్లాడుతూ వాక్య పరికరముల ద్వారా పాటలు వినిపించడం, ఎంతో సాధన ద్వారా గాని సాధ్యం కాదని ఆమె తెలిపారు. అనంతరం కళాకారులను ఘనంగా సత్కరించారు.

మంగళగిరి మార్కెట్ యార్డ్ చైర్మన్‌గా జవ్వాది

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి మార్కెట్ యార్డ్ చైర్మన్ గా పెదవడ్లపూడికి చెందిన జవ్వాది కిరణ్ చంద్ నియమితులయ్యారు. ప్రభుత్వం శుక్రవారం రాష్ట్రంలో 47 మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవులను భర్తీ చేస్తూ అభ్యర్థులను ప్రకటించింది. మంగళగిరి మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవిని పెదవడ్లపూడికి చెందిన కిరణ్ చంద్ స్థానిక మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవిని దక్కించుకున్నారు. కిరణ్ చంద్ గతంలో రూరల్ తెలుగు యువత కార్యదర్శిగా, రెండుసార్లు రూరల్ యువత అధ్యక్షులుగా పనిచేశారు. ప్రస్తుతం రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శిగా, టీడీపీ శాశ్వత సభ్యులుగా కొనసాగుతున్నారు. జవ్వాది చైర్మన్ గా నియమితులవ్వడం పట్ల టీడీపీ శాశ్వత సభ్యులు అన్నే చంద్రశేఖర్, డాక్టర్ తాడబొయిన మహేష్ యాదవ్, దేశం నాయకులు కొత్తపల్లి శ్రీనివాసరావు, మాదల రమేష్ తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

115వ రోజుకు ఎసిసి కార్మికుల దీక్షలు

ప్రజాశక్తి - తాడేపల్లి

తమకు న్యాయంగా రావలసిన బకాయిల కోసం సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు చేస్తున్న రిలే దీక్షలు శుక్రవారం నాటికి 115 వ రోజుకు చేరుకున్నాయి. దీక్షలో ఎం శారద, యు రిబ్కా, డి రమణ, కే రాజకుమారి, లక్ష్మి కూర్చున్నారు. దీక్షలను యూనియన్ నాయకులు కూరపాటి స్టీవెన్, కే ఆది నారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ న్యాయమైన కార్మికులు సమస్య ను పరిష్కరించడంలో ప్రభుత్వం ఎందుకు చొరవ చూపడం లేదని ప్రశ్నించారు. కార్మికులను, యాజమాన్యాన్ని కూర్చోబెట్టి చర్చల ద్వారా పరిష్కరించాలని, మంత్రి లోకేష్ చొరవ చూపాలని కోరారు. కార్యక్రమంలో ఎం ఆశీర్వాదం, బి సూర్యప్రకాశరావు, జి కొండ, హగ్గయ్య, డి మాణిక్యరావు, ఎస్.కె కాసిం, యు రమణ, కె అంకమ్మ, ఈ సారమ్మ, డి బేబమ్మ, టి దుర్గా భవాని, డి మల్లేశ్వరి, ఎం గురవయ్య, శివకుమారి, బి అంకయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉగాది పురస్కార ప్రతిమలను పరిశీలించిన కమిషనర్

ప్రజాశక్తి-తెనాలిరూరల్ : కంచర్లపాలెం కాటూరి శిల్పశాలలో రూపొందుతున్న రాష్ట్ర ప్రభుత్వం ఉగాది పురస్కారాలకు అందజేసే ప్రతిమలను తెనాలి మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న శుక్రవారం పరిశీలించారు. పురస్కార ప్రతిమలు హంస, తెలుగుతల్లి విగ్రహాల తయారీ బాధ్యత సూర్య శిల్పశాల నిర్వాహకులు కాటూరి వెంకటేశ్వరావు, రవిచంద్ర, శ్రీహర్ష చేపట్టిన సంగతి తెలిసిందే. కళాభిమానుల సందర్శనార్థం కాటూరి శిల్పశాలలో ఏర్పాటుచేసిన ప్రతిమలను కమిషనర్ శేషన్న మున్సిపల్ సిబ్బందితో పరిశీలించి శిల్పులను అభినందించారు.

ఉద్యోగ నియామకాల్లో అలసత్వం

ప్రజాశక్తి - మంగళగిరి : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో ఉద్యోగ నియమకాల్లో నిర్లక్ష్యం వహిస్తున్నాయని, అలాగే ఆదివాసులపై జరుగుతున్న హింసకు వ్యతిరేకంగా పోరాడాలని ఏపీసిఎల్సి గుంటూరు జిల్లా సహాయ కార్యదర్శి జి గోపీనాథ్, ఎస్కె నాగూర్ వలి శుక్రవారం ప్రకటనలో పేర్కొన్నారు. దళితులకు రిజర్వేషన్ ఎత్తివేయాలని, రాజ్యాంగాన్ని తీసివేయాలి అనే పనిలో ఉన్న ఆర్ఎస్ఎస్, బిజెపి కుట్ర చేస్తున్నాయని అన్నారు. 30వ తేదీ ఆదివారం మంగళగిరి సిపిఐ కార్యాలయం నిర్వహించే సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

రంజాన్ తోఫా పంపిణీ చేస్తున్న మంత్రి నాదెండ్ల మనోహర్

రంజాన్ తోఫా అందజేసిన మంత్రి మనోహర్

ప్రజాశక్తి-తెనాలిరూరల్ : రంజాన్ సందర్భంగా జనసేన పార్టీ ఆధ్వర్యంలో పేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా పంపిణీ చేశారు. తెనాలి మండలంలోని నందివెలుగు గ్రామంలో ముస్లిం నిరుపేదలకు రంజాన్ పండగకు అవసరమైన నిత్యావసరాలను రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మనోహర్ మాట్లాడుతూ రంజాన్ మాసం స్నేహపూరిత వాతావరణానికి ప్రతీక కావాలన్నారు. మహ్మద్ ప్రవక్త ద్వారా ఆవిర్భవించిన రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు కఠిన ఉపవాస దీక్షలు ఆచరించి అల్లాహ్ కపకు పాత్రులౌతారన్నారు. ముస్లిం బజార్ రోడ్డులో షాధికాన ఏర్పాటుకు కషిచేస్తానన్నారు. అనంతరం తెనాలి 22వ వార్డులో జనసేన నాయకులు జాకీర్ హుస్సేన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు.

టిడిపి ఆధ్వర్యంలో రంజాన్ తోఫా పంపిణీ

ప్రజాశక్తి - మంగళగిరి

మంత్రి నారా లోకేష్ సహకారంతో మంగళగిరి నియోజకవర్గంలోని అన్ని మసీదులలో ఉన్న ఇమామ్, మౌజమ్, హాఫీస్‌లకు రంజాన్ తోఫాను టీడీపీ నాయకులు పంపిణీ చేస్తున్నారు.ఈ కార్యక్రమంను పట్టణంలో జామీయా మసీదు వద్ద ప్రారంచారు. రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్దయ్య అతిథిగా హాజరై రంజాన్ తోఫాను మైనార్టీ నాయకులతో కలిసి శుక్రవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర వక్ఫ్ బోర్డు డైరెక్టర్ షేక్ అక్రమ్, పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, జనసేన నాయకులు షేక్ సుభాని, గుంటూరు పార్లమెంట్ మైనార్టీ సెల్ కార్యదర్శి షేక్ ఖాదర్ వలి(ఫిరోజ్), పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ సుభాని, షేక్ సమీరా, పఠాన్ అబ్దుల్లా ఖాన్, షేక్ సుభాని(గల్ఫ్), షేక్ బాషా, మహమ్మద్ ఆరిఫ్, షేక్ అమీర్, షేక్ జీలాని తదితరులు పాల్గొన్నారు.

అర్చకులకు మంత్రి నారా లోకేష్ ఉగాది కానుక

ప్రజాశక్తి - మంగళగిరి

ఉగాది పండుగను పురస్కరించుకొని నియోజకవర్గంలోని 650 మందికి పైగా అర్చకులకు రాష్ట విద్య, ఐటీ శాఖల మంత్రి, మంగళగిరి ఎమ్మెల్యే నారా లోకేష్ ఉగాది కానుకగా నూతన పట్టువస్త్రాలు, పంచాంగ పుస్తకాలను అందజేశారు. ఈ మేరకు శుక్రవారం మంత్రి నారా లోకేష్ తరపున టీడీపీ నాయకులు శ్రీలక్ష్మినర టసింహస్వామివారి దేవస్థానం దిగువ, ఎగువ సన్నిధులు, ఉపాలయమైన శ్రీ పద్మావతి సమేత శ్రీవేంకటేశ్వరస్వామివారి ఆలయంలోని అర్చకులకు మంత్రి నారా లోకేష్ పంపించిన ఉగాది కానుకలు టీడీపీ నేతలు అందజేశారు. అర్చకులకు నూతన పట్టువస్త్రాలను ఆంధ్రప్రదేశ్ పద్మశాలి సంక్షేమం, అభివృద్ధి సంస్థ చైర్మన్ టీటీడీ ధర్మకర్తల మండలి సభ్యురాలు తమ్మిశెట్టి జానకీదేవి, టీడీపీ పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, వాణిజ్య విభాగం నియోజకవర్గ అధ్యక్షుడు మాజేటి సూర్య వేణుగోపాలకష్ణ శేష్టి, నాయకులు బైరుబోయిన శ్రీనివాస్, లక్ష్మీనరసింహగోల్డ్ స్మిత్ వెల్ఫేర్ సొసైటీ ప్రతినిధుల గాజుల శ్రీనివాసరావుతదితరులు అందజేశారు.

విజ్ఞాన్స్ వర్సిటీలో ఇఫ్తార్ వేడుకలు

ప్రజాశక్తి-గుంటూరు

ధాతృత్వం, ధార్మిక చింతన కలయికే రంజాన్ పండుగని విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య అన్నారు. వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో శుక్రవారం ఇఫ్తార్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా విద్యార్థులు, వడ్లమూడి గ్రామ ముస్లిం సోదరులతో కలిసి విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య ప్రత్యేక ప్రార్ధనలు చేశారు.లావు రత్తయ్య మాట్లాడుతూ రంజాన్ పండుగ వెనుక మానసిక, శారీరక వికాసం వంటి ఎన్నో విశేషాలు కూడా ఉన్నాయన్నారు. కార్యక్రమంలో విజ్ఞాన్స్ వర్సిటీ వైస్ చాన్సలర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, విద్యార్థులు, వడ్లమూడి గ్రామ ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న విజ్ఞాన్స్ సంస్థల అధినేత లావు రత్తయ్య

మలినేనిలో ముగిసిన టెక్నో, కల్చరల్, స్పోర్ట్స్ ఫెస్ట్

ప్రజాశక్తి-గుంటూరు

పుల్లడిగుంటలోని మలినేని పెరుమాళ్లు ఫార్మసీ కాలేజీలో రెండ్రోజులపాటు జరిగిన టెక్నో, కల్చరల్, స్పోర్ట్స్ ఫెస్ట్ ముగిసింది. ముగింపు కార్యక్రమంలో శుక్రవారం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఏపీటీఏ సెక్రటరీ డాక్టర్. కె.వెంకటరమణ పాల్గొని 4వ సంవత్సరం ఫార్మసీ విద్యను పూర్తి చేసుకున్న విద్యార్థులకు ఆ తర్వాత ఉన్న అవకాశాలను గురించి వివరించారు. ముఖ్య అతిథి ఫైకేర్ సొల్యూషన్ చైర్మన్ పి.శ్రీమన్నారాయణ ఫార్మసీ రంగం యొక్క ప్రాధాన్యతను వివరించారు. ఇంటర్వ్యూలకు ఎలా హాజరు కావాలో వివరించారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ డాక్టర్. పెరుమాళ్ళు, డైరెక్టర్ డాక్టర్. డి శ్రీనివాసరావు, డాక్టర్ జె.కిషోర్‌బాబు, ప్రిన్సిపాల్ డాక్టర్ జి.సుధాకర్‌రావు , డాక్టర్ జి.రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీమన్నారాయణను సత్కరిస్తున్న ప్రిన్సిపాల్ , అధ్యాపకులు

ప్రొడిజి విద్యాలయ్‌లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

ప్రజాశక్తి-గుంటూరు

బుడంపాడులోని ప్రొడిజి విద్యాలయ్‌లో సీనియర్ మాంటిస్సోరి విద్యార్థుల గ్రాడ్యుయేషన్ డే వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్ డైరెక్టర్ ఎం.శ్రీనివాసరావు మాట్లాడుతూ చిన్నారులు విద్యను అభ్యసించే తరుణంలో ఒక దశ నుండి మరొక దశకు మారేటప్పుడు వారి నైపుణ్యాలను ప్రశంసిస్తూ వారిలోని సృజనాత్మకతను పెంపొందించి విజ్ఞాన వికాసాన్ని మెరుపరిచే నాలుగు అంశాలైన జ్ఞాన, నైతిక, సామాజిక, లిఖిత నైపుణ్యాల గురించి వివరించారు. కరస్పాండెంట్ సూర్యకుమారి మాట్లాడుతూ ఈ విద్యాసంవత్సరం విద్యార్థులు పాల్గొన్న వివిధ రకాల పోటీలు, విద్యార్థుల విజయాలను వివరించారు. ప్రిన్సిపాల్ వై.రథినిచౌదరి మాట్లాడుతూ విద్యార్థుల ఎదుగుదలలో తల్లిదండ్రుల పాత్ర చాలా ముఖ్యమని అన్నారు. అనంతరం విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో వైస్‌ప్రిన్సిపాల్ సుజిత, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

డ్యాన్స్ చేస్తున్న చిన్నారులు

సైన్స్ ఎక్స్‌పోలో సుమేధా విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక ఎన్‌జిజిఒ కాలనీలోని సుమేధా హైస్కూల్ విద్యార్థులు యురేకా సైన్స్ ఎక్స్‌పో రాష్ట్రస్థాయి పోటీలలో ప్రతిభ చూపారని స్కూల్ డైరెక్టర్ మున్నంగి చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం బ్రాడీపేటలోని యుటిఎఫ్ కార్యాలయంలో జరి గిన కార్యక్రమంలో ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు చేతులమీదుగా బహుమతులు అందుకున్నారని తెలిపారు.

సుమేధా విద్యార్థులను అభినందిస్తున్న కెఎస్ లక్ష్మణరావు

తెనాలిలో నేటి నుంచి ఎడ్ల బల ప్రదర్శన పోటీలు

ప్రజాశక్తి-తెనాలిరూరల్

తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శనివారం నుండి ఏప్రిల్ 4 వరకు సాయంత్రం 4 గంటల నుండి నిర్వహించనున్న జాతీయస్థాయి ఒంగోలు జాతి బండలాగుడు ఎడ్ల బలప్రదర్శన పోటీలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు టిడిపి పట్టణాధ్యక్షులు తాడిబోయిన హరిప్రసాద్ తెలిపారు. స్థానిక టిడిపి కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో పోటీల వివరాలు వెల్లడించారు. 2 పళ్ళ విభాగం, 4 పళ్ళ విభాగం, 6 పళ్ళ విభాగం, న్యూ క్యాటగిరి విభాగం, సబ్ జూనియర్స్ విభాగం, జూనియర్స్ విభాగం సీనియర్స్ విభాగాలలో పోటీలు రసవత్తరంగా సాగనున్నాయని తెలియజేసారు. నేటి నుంచి తెనాలి వ్యవసాయ మార్కెట్ యార్డు ప్రాంగణంలో నిర్వహిస్తున్న పోటీలకు మూడు రాష్ట్రాల నుంచి వస్తున్న 120 ఎడ్లజతలు బలప్రదర్శన చేయనున్నాయన్నారు. రాష్ట్ర పద్మశాలి వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ జొన్నాదుల మహేష్ మాట్లాడుతూ పోటీల్లో ఒంగోలుజాతి పశుపోషకులు, అభిమానూలు, రైతులు తెలుగుదేశం పార్టీ నాయకులు, మహిళా కార్యకర్తలు వేలాది సంఖ్యలో పాల్గొననున్నట్లు చెప్పారు. పోటీలు వీక్షించేందుకు ప్రతి ఒక్కరినీ ఆహ్వానిస్తున్నట్లు తెలియజేసారు. ప్రేక్షకులకు, పోటీదారులకు అవసరమైన మౌలిక సదుపాయాలు ఏర్పాట్లు పూర్తిచేసామన్నారు. కార్యక్ర మంలో అక్కిశెట్టి వేంకటేశ్వర రావు, మల్లవరపు విజయ్, ఆంజనేయులు, ఫణిదపు దుర్గ, దొప్పలపూడి శ్యామ్, ముళ్ళపూడి వెంకట్, తవ్వా ప్రసాద్, వై సాంబశి వరావు, కావేటి వేణు పాల్గొన్నారు.

పోటీల నిర్వహణ సమావేశంలో మాట్లాడుతున్న టిడిపి నేతలు

విద్యార్థులు పరిశోధనలపై ఆసక్తి పెంచుకోవాలి : ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు

ప్రజాశక్తి-గుంటూరు

విద్యార్థులు పరిశోధన పట్ల ఆసక్తి పెంపొందించుకోవాలని జనవిజ్ఞాన వేదిక జిల్లా గౌరవాధ్యక్షులు, ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు అన్నారు. జెవివి ఆధ్వర్యంలో జరిగిన యురేఖ సైన్స్ ప్రయోగాల రాష్ట్రస్థాయి పోటీల బహుమతి ప్రధానోత్సవం శుక్రవారం స్థానిక బ్రాడీపేటలోని యుటిఎఫ్ సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మణరావు మాట్లాడుతూ శాస్త్రవేత్తలు పరిశోధనల ద్వారా మానవాళికి ఉపయోగపడే అనేక విషయాలు కనుగొన్నారని తెలిపారు. జెవివి వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి వి.లక్ష్మణరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు శాస్త్రీయ దృక్పదం కలిగి ఉండాలన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. రాష్ట్రస్థాయి సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగంలో శ్రీ సీతారామయ్య పబ్లిక్ స్కూల్ ప్రధమ స్థానం, ఎన్విరాన్‌మెంట్ విభాగంలో తృతీయ స్థానం సాధించింది. జిల్లాస్థాయి సైంటిఫిక్ టెంపర్ విభాగంలో సుమేధా హైస్కూల్ ప్రధమ స్థానం, ఎన్విరాన్‌మెంట్ విభాగంలో కెకెఆర్ గౌతం స్కూల్ ప్రధమ స్థానం, సైన్స్ అండ్ టెక్నాలజీ ముట్లూరు జెడ్పీ హైస్కూల్ ప్రధమ స్థానం సాధించింది. ఈ కార్యక్రమంలో జెవివి నాయకులు టి.జాన్‌బాబు, బి.ప్రసాద్, డాక్టర్ ఎ.సత్యనారాయణప్రసాద్, టి.ఆర్.రమేష్, ప్రొఫెసర్ ఎన్.వేణుగోపాల రావు, ఎండి.అక్బర్, బి.ఉదయ్‌భాస్కర్, ఎస్ఎం.సుభాని, గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

పోటీల్లో విజేతలకు బహుమతులు అందచేస్తున్న కెఎస్ లక్ష్మణరావు, తదితరులు

తహశీల్దార్ గోపాలకృష్ణకు పోలీసు అధికారుల సత్కారం

ప్రజాశక్తి - తెనాలి

శాంతి భద్రతల పరిరక్షణలో మండల మేజిస్ట్రేట్ హోదాలో రౌడీ షీటర్ కు రిమాండ్ విధించటం చారిత్రాత్మక నిర్ణయం అని రేంజ్ ఐజి హరికృష్ణ అన్నారు. జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆధ్వర్యంలో గుంటూరులో శుక్రవారం నిర్వహించిన క్రైమ్ మీటింగుకు తహసిల్దార్ కెవి గోపాలకృష్ణను ఎస్పీ స్వయంగా ఆహ్వానించారు. ఇటీవల తెనాలిలో ఓ రౌడీ షీటర్ బైండోవర్ నిబంధనలు అతిక్రమించి మరో నేరానికి పాల్పడిన ఘటనలో అతనికి తహసిల్దార్ నేరుగా నెల రోజులు రిమాండ్ విధించారు. ఇది పోలీస్ వర్గాలలో కూడా చర్చనీయాంశమైంది. మేజిస్టీరియల్ అధికారాలను గతంలో ఏ అధికారి ఉపయోగించని రీతిలో కచ్చితంగా అమలు చేసిన అధికారిగా గోపాలకృష్ణ గుర్తింపు పొందారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని తహశీల్దార్‌ను ఐజి హరికృష్ణ, జిల్లా ఎస్‌పి సత్కరించారు. ఈ సందర్భంగా ఐజి మాట్లాడుతు లా అండ్ ఆర్డర్ అమలులో తహసిల్దార్ తీసుకున్న నిర్ణయాలు అభినందనీయమన్నారు. ఎస్పీ మాట్లాడుతూ తహశీల్దార్ హోదాలో అసాంఘిక శక్తులను బైండోవర్ చేయడం సర్వసాధారణమని, అయితే రౌడీ షీటర్‌కు రిమాండ్ విధించిన ఏకైక తహసిల్దార్‌గా గోపాలకృష్ణ గుర్తింపు పొందారన్నారని అభినందించారు. కార్యక్రమంలో తెనాలి డిఎస్పి బి జనార్ధన రావు, జిల్లాలోని డిఎస్పీలు, సిఐలు, ఎస్ఐలు పాల్గొన్నట్లు తహశీల్దార్ వెల్లడించారు. ఈ సందర్భంగా పలువురు రెవెన్యూ సిబ్బంది గోపాలకృష్ణను ప్రత్యేకంగా అభినందించారు.

తహశీల్దార్‌ను అభినందిస్తున్న పోలీస్ ఉన్నతాధికారులు

వన్‌టౌన్ సిఐకి ఎస్‌పి అభినందన

లా అండ్ ఆర్డర్ అమలు తీరులో పట్టణ వన్ టౌన్ సిఐ మల్లికార్జునరావు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ నుంచి ప్రశంసలు అందుకున్నారు. గుంటూరు ఎస్పీ కార్యాల యంలో శుక్రవారం జరిగిన ప్రత్యేక సమావేశంలో మల్లికార్జునరావును అభినందిస్తూ, రూ.25వేలు నగదు పురస్కారాన్ని ఎస్పీ అందించారు.

టిజెపిఎస్ విద్యార్థినికి పురస్కారం

ప్రజాశక్తి-గుంటూరు

టిజెపిఎస్ కాలెజి ఎన్ఎస్ఎస్ వాలంటీర్ పి.స్వాతి 2023-2024 సంవత్సరానికి సంబంధించి యూనివర్సిటీలో జరిగిన కార్యక్రమంలో ఉత్తమ ఎన్ఎస్ఎస్ వాలంటీర్ పురస్కారం అందుకున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ యస్.అనితాదేవి పేర్కొన్నారు. శుక్రవారం కళాశాలలో స్వాతిని అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు, సామాజిక సేవా కార్యక్రమాల్లోనూ ముందు ఉండాలని అన్నారు. కళాశాల అధ్యక్షులు పోలిశెట్టి శ్యాంసుందర్, సెక్రటరీ అండ్ కరస్పాండంట్ కె.వి. బ్రహ్మం, గుంటూరు జిల్లా ఎన్ఎస్ఎస్ నిర్వహణ అధికారి డాక్టర్ జె.వి.సుధీర్ కుమార్, అభినందించారు.

స్ట్రీట్ ఫుడ్ జోన్ ఏర్పాటుకు చర్యలు : ఎమ్మెల్యే మాధవి

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు నగరంలో నైట్ స్ట్రీట్ ఫుడ్ జోన్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. శుక్రవారం గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గల్లా మాధవి అధికారులతో కలిసి అరండల్‌పేట 4వ లైన్, పిచ్చుకల గుంట ప్రాంతాల్లో పర్యటించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో నైట్‌స్ట్రీట్ ఫుడ్ జోన్ల ఏర్పాటుకు అరండల్‌పేట 4వ లైన్, పిచ్చుకల గుంట లైన్‌లు కూడా అనుకూలంగా ఉంటాయనే సూచనలను పరిశీలించామన్నారు. నివాస ప్రాంతాలకు ఇబ్బంది లేకుండా జోన్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. రోడ్లపై ఆక్రమణల తొలగింపు, విస్తరణ పనులు త్వరలో చేపట్టి వేగంగా పూర్తి చేస్తామని తెలిపారు.ఎమ్మెల్యే మాధవి మాట్లాడుతూ, నగరంలో ఫుడ్ కోర్ట్ ఏర్పాటు చేయాలని ఎప్పటి నుండో ప్రజలు కోరుతున్నారని, అందుకు అనుగుణంగా అనుకూలమైన ప్రాంతాలను పరిశీలిస్తున్నామని చెప్పారు. పర్యటనలో కార్పొరేటర్ ఎం.శ్రీవల్లి, డిఈఈ రమేష్‌బాబు, పట్టణ ప్రణాళిక, ఇంజినీరింగ్, ప్రజారోగ్య అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

పరిశ్రమల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలి : కలెక్టర్

ప్రజాశక్తి-గుంటూరు

జిల్లాలో పరిశ్రమలు, సేవా రంగానికి 2025-26 జీవీవీఏ గ్రోత్‌కు నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలతో పరిశ్రమలను ఏర్పాటు చేసేలా పరిశ్రమలు, అనుబంధ శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి అధ్యక్షతన జిల్లా ఇండస్ట్రియల్ అండ్ ఎక్స్‌పోర్ట్ ప్రమోషన్ కమిటీ సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 2025-26 సంవత్సరానికి జీడీవీఏ పరిశ్రమల రంగానికి 21.29 శాతం, సేవా రంగానికి 16.01 శాతం లక్ష్యాలను నిర్దేశించటం జరిగిందన్నారు. నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించేలా జిల్లాలో అవసరాలకు అనుగుణంగా డిమాండ్ ఉన్న పరిశ్రమలను ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు ఏర్పాటు చేసేలా అధికారులు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించి ప్రోత్సహించాలన్నారు. జిల్లాలో అగ్రి ప్రాసెసింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలకు అవకాశం ఉన్నందున పీఎంఎఫ్ఎంఏ ద్వారా మండలానికి ఐదు ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎంఎస్ఎంఈ యూనిట్ల ఏర్పాటుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల ద్వారా అందిస్తున్న ప్రోత్సహకాలకు బ్యాంకు అధికారులు రుణాలు సక్రమంగా అందించాలన్నారు. జిల్లాలో రానున్న ఆర్థిక సంవత్సరంలో గ్రామీణ ప్రాంతాల్లో 70,000 మందిని, పట్టణ ప్రాంతాల్లో 70,000 మందిని లఖ్‌పత్ దీదీలుగా అభివృద్ధి చేసేలా డిఆర్‌డిఎ మెప్మా ద్వారా స్వయం ఉపాధి పథకాలు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి నియోజక వర్గంలో ఎంఎస్ఎంఈ పార్కులు, క్లస్టర్ డవలప్‌మెంట్ ప్రొగ్రాంకు అవసరమైన స్థలాలను రెవెన్యూ శాఖ అధికారులను సమన్వయం చేసుకుంటూ వెంటనే సేకరించేలా పరిశ్రమల శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. మంగళగిరిలో హ్యాండ్లూమ్ క్లస్టర్ ఏర్పాటుకు గుర్తించిన ఎండోమెంట్ స్థలాలు లీజు ద్వారా సత్వరమే కేటాయించేలా సంబంధిత రాష్ట్రస్థాయి అధికారులతో నిరంతరం పర్యవేక్షించాలన్నారు. జిల్లాలో 32 ఎంఎస్ఎంఈ పరిశ్రమలకు ఇన్వెస్ట్మెంట్ సబ్సిడీ, రీయింబర్స్మెంట్ ఆఫ్ ఇంట్రస్ట్ సబ్సిడీ, రీయింబర్స్మెంట్ ఆఫ్ పవర్ కాస్ట్ సబ్సిడీకి సంబంధించి రూ.1,86,61,300 మంజూరు చేస్తూ సమావేశంలో కలెక్టర్ ఆమోదించారు.సమావేశంలో జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజరు ఏ జయలక్ష్మి, లీడ్ బ్యాంకు మేనేజరు మహిపాల్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి